# మున్సిపాలిటీలో కొలువుదీరిన నూతన పాలకవర్గం

## మున్సిపల్ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన తీగల సునేంద్రకుమార్
## వైస్ ఛైర్మన్ గా బాదం రమేష్

**నాగర్ కర్నూల్, వుదయం**



ఫిబ్రవరి 11న జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో ఎన్నికైన 24 మంది నూతన సభ్యులను జిల్లా ఎన్నికల అథారిటీ, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశాల మేరకు నాగర్ కర్నూల్ మున్సిపాలిటీలో పరోక్ష విధానం ద్వారా చైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నిక కొరకు సోమవారం మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో సభ్యుల ప్రమాణ స్వీకారం అనంతరం నూతన పాలకవర్గం కొలువుదీరింది. మున్సిపాలిటీ రెండవ సాధారణ ఎన్నికల్లో విజయం సాధించిన కౌన్సిలర్లు అందరికి ప్రత్యేక అధికారి ప్రమాణ స్వీకారం చేయించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఉదయం 11 గంటలకు ఆల్ఫాబెటికల్ ఆర్డర్లు ముందుగా కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ల, అనంతరం బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు ప్రమాణ స్వీకార కార్యక్రమం అనంతరం 12.30 గంటలకు చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియ కూడా ప్రశాంతంగా ముగిసింది. 24 మంది సభ్యులున్న నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ లో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికకు, సమావేశానికి 18 మంది కాంగ్రెస్ సభ్యులు, 6 మంది బిఆర్ఎస్ సభ్యులు హాజరయ్యారు. 100 శాతం కోరం సభ్యుల ప్రతిపాదన మేరకు అధికారులు చైర్ పర్సన్, వైస్ చైర్మన్ ఎన్నికను నిర్వహించారు. ఈ ఎన్నికల్లో నాగర్ కర్నూల్ పురపాలిక చైర్ పర్సన్‌గా 23వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి తీగల సునేంద్రకుమార్ పేరును 4వ వార్డు కౌన్సిలర్ సభ్యురాలు చింతలపల్లి వసంత ప్రతిపాదించగా 21వ వార్డు కౌన్సిలర్ పడిగా శంకర్ బలపరిచారు. మరో అభ్యర్థి పేరు ప్రతిపాదనకు రాకపోవడంతో తీగల సునేంద్రకుమార్ ను చైర్ పర్సన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రత్యేక అధికారి ప్రకటించారు. అనంతరం వైస్ చైర్మన్ గా 8వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి బాదం రమేష్ పేరును 11వ వార్డు కౌన్సిలర్ సభ్యురాలు ఆసిఫా బేగం ప్రతిపాదించగా, 6వ వార్డు కౌన్సిలర్ మక్కలపల్లి శ్రీనివాసులు బలపరిచారు. మరో పేరు ప్రతిపాదనకు రాకపోవడంతో వైస్ చైర్మన్ గా బాదం రమేష్ ను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. అనంతరం ప్రత్యేక అధికారి చైర్మన్, వైస్ చైర్మన్ లను ప్రమాణ స్వీకారం చేయించారు. నూతనంగా ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్, నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లను నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ .పట్టణ అభివృద్ధి, పారిశుద్ధ్యం,తాగునీరు,రోడ్ల మరమ్మత్తులు వంటి కీలక అంశాలపై సమిష్టిగా పనిచేస్తామనినూతన పాలకవర్గం హామీ ఇచ్చింది మున్సిపాలిటీలో కొత్త నాయకత్వంతో అభివృద్ధి పనులు మరింత వేగం పుంజుకుంటాయని అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ మునిసిపల్ కమీషనర్ నాగిరెడ్డి, తహసీల్దార్ తాబితారాణీ, ఎంపీడీవో చేన్నమ్మ, ఎన్నికల అధికారులు, మున్సిపల్ అధికారులు, ఎన్నికైన కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాలు



**సంగారెడ్డి జిల్లా, వుదయం:**

మునిపల్లి మండల పరిధిలోని లోనికలాన్ (పెద్దలోడి) గ్రామంలో బేమిలిగే సంగిశెట్టి గారి వ్యవసాయ భూమిలో ఉన్న, సుమారు 500 సంవత్సరాల క్రితం పూర్వీకులు నిర్మించిన పురాతన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో సోమవారం మహాశివరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఆలయానికి ఆనుకుని ఉన్న పురాతన బావి ఈ క్షేత్రానికి చారిత్రక ప్రాధాన్యతను చాటుతోంది. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని తెల్లవారుజామున ప్రత్యేక పూజలు, రుద్రాభిషేక కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ పూజా కార్యక్రమాల్లో గ్రామస్తులు, పరిసర ప్రాంతాల భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఉత్సవాలలో భాగంగా ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. భక్తిగీతాలు, శివ తాండవ నృత్యాలు ఆలయ పరిసరాలను ఆధ్యాత్మిక ఉత్సాహంతో నింపాయి. భక్తులకు అన్నదానం కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. వందలాది మంది భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు.ఈ మహాశివరాత్రి ఉత్సవాలను బేమిలిగే సంగిశెట్టి మరియు వారి కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో విజయవంతంగానిర్వహించగా, గ్రామ పెద్దలు, యువకులు, భక్తులు పెద్ద ఎత్తున సహకరించారు.మహాశివరాత్రి సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించగా, భక్తులతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. మొత్తం ఉత్సవం భక్తి, శ్రద్ధ, ఆధ్యాత్మిక వాతావరణంలో ప్రశాంతంగా ముగిసింది.

# మహిళ సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట సర్పంచ్ రమేష్ నాయక్

**వెల్దండ, వుదయం**



మహిళ సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని పల్గుతండా సర్పంచ్ సభావట్ రమేష్ నాయక్ అన్నారు. సోమవారం పల్గుతండాలో ఇందిర మహిళా శక్తి భవన నిర్మాణ పనులకు భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అనేక అభివృద్ధి పథకాలను గ్రామీణ ప్రాంతాలకు అందించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కిందన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోతిలాల్ నాయక్,ఉప సర్పంచ్ అనిత పంతు,మాజీ సర్పంచ్ బక్య నాయక్, వార్డు సభ్యులు గోపాల్ నాయక్, వెంకటయ్య, భీమా, శాంతి అంజ్య, కష్ణ, సంతోష్, శ్రీను, గ్రామ కార్యదర్శి వనజ,పంచాయతీరాజ్ AE సురేందర్ రెడ్డి , గ్రామ పెద్దలు ధర్మనాయక్, గోపాల్, జైపాల్, బక్క, శంకర్, నాను, వెంకటయ్య, సందీప్, మెట్ రమేష్,, మున్న, మహిళలు తదితరులు.

# ప్రతి ఒక్కరు ఎయిడ్స్ అవగాహన కల్గి ఉండాలి
# ఎయిడ్స్ బులెటిన్ ఆవిష్కరించిన పద్మశ్రీ చంద్ర మౌళి

**మధిర, వుదయం**




మధిర పట్టణంలోని టీవీఎం హైస్కూల్ నందు నిర్వహించిన తేళ్ల వసంతయ్య స్మారక ప్రభుత్వ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన పద్మశ్రీ అవార్డు గ్రహీత, ఆకాష్ క్షిపణి ప్రాజెక్టు డైరెక్టర్ డిఆర్ డివిఎల్ సైంటిస్ట్ మధిర టీవీఎం పూర్వ విద్యార్థి జూనియర్ కళాశాల పూర్వ విద్యర్థి గడ్డమణుగు చంద్ర మౌళి చేతుల మీదుగా ప్రముఖ సంఘ సేవకులు (మధిర ఆశ మిత్ర) లంకా కొండయ్య ఏర్పాటు చేసిన ఎయిడ్స్ బులిటెన్ ప్రజా అవగాహన నిమిత్తం ప్రముఖుల సమక్షంలో ఆవిష్కరణ చేసినారు.ఈ సందర్భంగా పద్మశ్రీ డాక్టర్ గడ్డమణుగు చంద్రమౌళి మాట్లాడుతూ ప్రపంచాన్నీ పట్టీ పీడిస్తున్నహెచ్ఐవి,ఎయిడ్స్ పై జానపధ కళాకారుడు కొండయ్య విస్తృతంగా జన బహుళ్యము లో సంపూర్ణ అవగాహన పరిచటం అభినందననీయం అని, ఎయిడ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఇంటర్మీడియట్ బోర్డు మాజీ సెక్రటరీ విశ్రాంత ప్రిన్సిపాల్ కర్నాటి రామ్మోహన్ రావు, రాష్ట్ర పోలీస్ గృహ నిర్మాణశాఖ మాజీ డైరెక్టర్ మధిర ప్రాంత రంగస్థలకళాకారుల సమాఖ్య అధ్యక్షులు పుతుంభాక శ్రీ కృష్ణ ప్రసాద రావు, సురభి నాటక నిపుణులు, పౌరణిక జానపద నాటక కళాకారులు నిభానుపుడి సుబ్బరాజు, రామభక్త సీతయ్య కళా పరిషత్ సెక్రటరీ మన మధిర బాబ్లా,ప్రముఖ అవయవాలు, నేత్ర దాన విస్తృత ప్రచారీకులు వయోవృద్ధులు సంక్షేమ సంఘం ముఖ్య బాధ్యులు విశ్రాంతి ఎంపీడీఓ మాధవ రుపు నాగేశ్వరావు, ఎమ్ఇ ఒ వై ప్రభాకర్ రావు, ప్రముఖ కవి సంఘ సేవకులు పుల్లఖండం చంద్రశేఖర్,ఆరోగ్యశాఖ లో వ్యక్తిత్వ వికాస నిపుణులు హెల్త్ ఎక్స్టెన్స్ ఆఫీసర్ ఊటుకూరి భాస్కర్ రావు ఇంకా అనేక మంది ప్రముఖులు పూర్వ విద్యార్థి సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రాంత ప్రజల కళ్ళల్లో ఆనందం

**పినపాక, వుదయం**



ఒక్క దరఖాస్తుతో 12 ఏళ్ల మంచినీటి సమస్యకు పరిష్కారం సారపాక మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఐటీసీ మెయిన్ రోడ్డు, ఈస్ట్ గేట్ ఆపోజిట్, బసప్ప క్యాంప్ పాత కన్నయ్య హోటల్ దిగువ భాగం ఎలైట్ రెసిడెన్సీ నుండి మెయిన్ రోడ్డు వైపు వెళ్లే మార్గంలో నివసిస్తున్న ప్రజలు గడిచిన 12 సంవత్సరాలుగా తీవ్రమైన మంచినీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు తవ్వకాలు, సైడ్ డ్రైనేజీ పనులు, ఫుట్ పాత్ మరియు వాక్వే పేర్లతో పునరావృత తవ్వకాలు, అండర్‌గ్రౌండ్ కేబుల్ పనులు--- ఇలా ఎన్నో మార్లు పైపులు దెబ్బతిని, ప్రతిసారి మంచినీరు నిలిచిపోయేది. పదుల సార్లు అధికారులకు దరఖాస్తులు ఇచ్చినా సమస్యకు శాశ్వత పరిష్కారం లభించలేదు.మంచినీటి కోసం గాంధీనగర్ వద్ద ఉన్న ఉడ్ యార్డ్ వరకు వెళ్లాల్సిన పరిస్థితి ఆ ప్రాంత కుటుంబాల నిత్య జీవితాన్ని కష్టతరంగా మార్చింది. చిన్నపిల్లలు, వృద్ధులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.ఇటీవల సారపాక మేజర్ గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ గుగులోతు శివరాం కిషోర్ నాయక్ కి సమస్యను వివరించి దరఖాస్తు అందించగా, వెంటనే స్పందించారు. శాశ్వత పరిష్కారం చేస్తాను" అని ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టించారు.ఈ సోమవారం పైప్‌లైన్ పనులు పూర్తి చేసి, ప్రతి ఇంటికి మిషన్ భగీరథ మంచినీరు అందేలా చర్యలు తీసుకోవడం జరిగింది. 12 ఏళ్లుగా కొనసాగుతున్న సమస్యకు ఒక్క దరఖాస్తుతో చెక్ పడింది. ఈ రోజు తమ ఇళ్లలో మిషన్ భగీరథ నీరు రావడం చూసి ఆ ప్రాంత ప్రజల కళ్ళల్లో ఆనంద బాష్పాలు మెరుస్తున్నాయి. ఇది కేవలం నీరు కాదు--- మా బాధలకు ముగింపు" అని గ్రామ ప్రజలు తెలిపారు. ప్రజల సమస్యను తన సమస్యగా భావించి తక్షణ చర్యలు తీసుకున్న సర్పంచ్ గుగులోత్ శివరాం కిషోర్ నాయక్ కి ఆ ప్రాంత కుటుంబ సభ్యులందరూ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.ప్రజల సేవే పరమ ధర్మం అనే నినాదానికి నిలువెత్తు నిదర్శనం కిషోర్ నాయక్ అని అన్నారు.

## తాళం చేసిన ఇంటిలో చోరీ

**వట్టిపల్లి, వుదయం**



మండల పరిధిలోని పోతుల బొగుడ గ్రామంలో తాళం వేసిన ఇంటిలో చోరీ జరిగింది వివరాల్లోకెళితే ఎర్రోల్ల పెంటయ్య తండ్రి భూమయ్య, గ్రామము: పోతులబోగుడ అను నతడు తేదీ 15.02.2026 నాడు సా,, 4 గం,,లకు వారి యింటికి తాళం వేసి తన భార్య ఎర్రోల్ల రాములమ్మ తో కలిసి తన కూతురు గ్రామము అయిన కొండపూర్ కు వెళ్ళినారు కూతురు హైదరాబాద్ వెళ్ళినది అని తెలియగా , భార్య భర్తలిద్దరు కలిసి సంగారెడ్డి లో గల వారి కుమారుడు ఎర్రోల్ల అరుణ్ కుమార్ గారి దగ్గరకు వెళ్ళి రాత్రి అక్కడే వున్నారు. తేదీ 16.02.2026 నాడు ఉదయం 09:00 గంటలకు సంగారెడ్డి నుండి యింటికి వచ్చి కుసే సరికి రాత్రి గుర్తు తెలియనీ దొంగలు యింటి తాళం పగుల గోట్టి ఇంట్లోకి ప్రవేశించి బిరువాలలోనుమకి బంగారి అభారణములు అనగా (1) ఒక తులం బంగారి గూండ్లు (2) ఒక తులం బంగారి చేతి కాడియం (3) ఒక తులం బంగారి చేతి రింగు (4) ఒక తులం బంగారి చెవి గెంటిలు మరియు (5) 60 తులాల వెండి కాళ్ళ కాడియాలు (6) రెండు జతల పట్ట గోలుసులు 40 తులాలు మరియు నగదు రూపాయిలు దొంగలించిక పోయినారు అని పిర్యాది దారుడు దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేయనైనది మొత్తం విలువ 1,80,000 రూపాయిలు, నేరస్థలం ను క్లూస్ టీం వారు వచ్చి పరిశీలించినారు త్వరలో నేరస్తుల గురించి తెలుసుకోని బాదితులకు న్యాయం చేస్తాము అని యస్. ఐ లవ కుమారు తెలిపినారు గ్రామంలో ఇంతకుముందు కూడా నెల క్రితం మంగలి బేతమ్మ అనే మహిల ఇంట్లో కూడా చోరీ అయింది ఇలా వరుసగా దొంగతనాలు కావడం గ్రామస్తులలో ఆందోళన వ్యక్తం చేశారు.

# ఆదివాసీ గిరిజన గ్రామాలు మా గోడు తీర్చండి మహాప్రభో..

## ఐటిడిఎ పి ఓ కు వినతి పత్రాలు అందించిన ఆ రెండు గ్రామాల ఆదివాసీ గిరిజనులు

**బూర్గంపహాడ్, వుదయం**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక మరియు మోతె పట్టినగర్ పంచాయతీలలో గల శ్రీరాంపురం ఎస్టి కాలనీ మరియు చింతకుంట గ్రామాల ప్రజలు పడుతున్న అవస్తలు వర్ణనాతీతంగా మారాయి. శ్రీరాంపురం పాయం ఎస్టి కాలనీ నుంచి చింతకుంట గ్రామానికి గ్రావెల్ రోడ్డు లేక అక్కడి గిరిజనలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి సుమారు 650 మీటర్లు ఉన్న ఈ దూరాన్ని గ్రావెల్ రోడ్డువేసి వారి సమస్యను దూరం చేయాలని వేడుకుంటున్న చింతకుంట ఆదివాసి గిరిజనులు. శ్రీరాంపురం పాయం ఎస్టి కాలనీ, చింతకుంట ఈ రెండు గిరిజన గ్రామాలలో సుమారు 100 మంది విద్యార్థులు ప్రాథమిక విద్యకు నోచుకోలేని పరిస్థితులో ఉన్నారని.. చింతిస్తున్న తల్లిదండ్రులు... ఆ రెండు గ్రామాలకు ఓ ప్రాథమిక పాఠశాలను ఏర్పాటు చేసి ఆ విద్యార్థుల భవితవ్యాన్ని తీర్చిదిద్దాలని ఐటిడిఏ పి ఓ కు వినతిపత్రం అందజేశారు. అసలే అటవీ ప్రాంతం కరెంటు లేక వైద్య సదుపాయం లేక బిక్కుబిక్కుమంటూ జీవనం సాగిస్తున్న ఈ గిరిజనుల పరిస్థితి రోజురోజుకు దిగజారుతోంది.. కరెంటు లేక, సోలార్ లైట్లు వెలగక, వీధి దీపాలు లేకపోవడంతో సాయంత్రం ఆరు దాటితే ఎక్కడ నుంచి ఎటువంటి విష సర్పాలు వచ్చి కాటేస్తే కనీస వైద్య సదుపాయం కూడా లేని పరిస్థితి.. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలకు వైద్య సదుపాయం అందక రోడ్డు సదుపాయం లేక డోలీల ద్వారా తీసుకొచ్చే సమయంలో ప్రాణాలు కోల్పోయిన పరిస్థితులు కూడా ఎన్నో ఉన్నాయి. ఇటీవల కాలంలో పీఎం పథకం కింద ఎన్పీడీసీఎల్ అధికారుల ఆధ్వర్యంలో ఈ రెండు గ్రామాలకు కరెంటు లైన్లు ఇవ్వడానికి ఇరవైండి లో పనులు ప్రారంభించి శంకుస్థాపన చేసిన విషయం అందరికీ తెలిసిందే.. కానీ ఆ పనిని అర్ధాంతరంగా నిలిపివేసి ఫారెస్ట్ అధికారులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారంటూ చెప్పి పూర్తిగా నిలిపివేశారు. భద్రాచలం ఐ, టి, డి, ఎ, పిఓ, చొరవ తీసుకొని అర్ధాంతరంగా నిలిచిపోయిన కరెంటు లైన్, ప్రైమరీ హెల్త్ సెంటర్, ఏర్పాటు చేయాలని ఆ రెండు గ్రామాల ప్రజలు వినతిపత్రం అందజేశారు.ఆ రెండు గ్రామాలలో సరైన త్రాగునీరు దొరకక బోరింగ్ ల ద్వారా వచ్చే సుద్ద నీరు తాగి రోగాల బారిన పడుతున్న పసిపిల్లలు, వృద్ధులు, గర్భిణులు.. సంబంధిత అధికారులు మిషన్ భగీరథ పైప్ లైన్ వేసి మంచినీరు అందించి అక్కడి ప్రజలను రోగాల బారిన పడకుండా కాపాడుతారని చేతులెత్తి మొక్కుతున్న రెండు గ్రామాల గిరిజన ఆదివాసీలు, భద్రాచలం ఐటిడిఏ పరిధిలోని ఈ రెండు గ్రామాలు ఆ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉండి కూడా సరైన సదుపాయాలు లేక విద్యా,వైద్యం త్రాగునీరు మొదలగు ప్రాథమిక అంశాలే అందక అక్కడి గిరిజనులకు శాపంగా మారిన బతుకులు ఎన్నటికీ మారుతాయో అంటూ ఆవేదన చెందుతున్నారు.

# చరిత్ర సంపదకు.. చెర్వు అన్నారం గుట్ట సాక్ష్యం..

**తుంగతుర్తి, వుదయం:**

*గడగోజు రవీంద్ర చారి*

చెర్వు అన్నారం గుట్ట చరిత్రసంపదకు నిలయంగా అవతరించింది. నల్లగొండ జిల్లా, కట్టంగూరు మండల పరిధిలోని చెర్వు అన్నారం గుట్ట చరిత్రపూర్వ యుగం నుంచి మధ్యయుగాల దాకా విస్తరించిన ఆనవాళ్లు ఒకే ప్రదేశంలో దర్శనమివ్వడం విశేషంగా నిలిచింది. కొత్త తెలంగాణ చరిత్ర బృందం సభ్యుడు, జర్నలిస్టు గడగోజు రవీంద్రాచారి క్షేత్రపరిశీలనలో ఈ అరుదైన ఆధారాలు వెలుగులోకి వచ్చాయి. స్థానిక యువకుల సహకారంతో గుట్టపై సమగ్రంగా పరిశీలించారు.గుట్టపై కొత్తరాతియుగానికి చెందిన నూరుడు గుంటలు కనిపిస్తున్నాయి. ఒక రాతిబండపై మూడు రంధ్రాలు ఉండటం గమనించబడింది. అవి రాతి తవ్వకాల కోసం చేసిన క్వారీ రంధ్రాలై ఉండవచ్చని అంచన.రాతిగుహలో లోతుగా చెక్కిన కత్తి ఆకారం, పక్కన సొరికెలు కనిపించాయి. గుహలో రాతి అరుగులు ఉండటం అక్కడ నివాసం ఉన్నట్లు సూచిస్తోంది. గుహలోనే ఉన్న "తట్టి తాంబాళం" ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. రాతి గుండును తడితే గంభీర ధ్వని వినిపిస్తోంది. సాధారణంగా బయట కనిపించే రింగింగ్ రాక్ గుహలో ఉండటం విశేషం.గుట్టపై రాతిగుండ్ల గుహలో



కళ్యాణి చాళుక్యుల శైలిలో భైరవుడు, ద్వారపాలక పరిచారిక, శిల్ప శిరస్సు లభించాయి.ఇవి 10,11వ శతాబ్దాలకు చెందినవిగ భావిస్తున్నారు.రాతి మంటపంలో చతురస్రాకార పానవట్టంపై అడుగున్నర ఎత్తైన నల్లరాయి శివలింగం ప్రతిష్ఠితమై ఉంది. ముందు భాగంలో చాళుక్య శైలిలో చెక్కిన నంది విగ్రహం ఆకట్టుకుంటోంది.మరో చతురస్రాకార పానవట్టం కూడా లభించింది.పరుపుబండపై చెక్కిన చతురస్రాకార పానవట్టంలో చిన్న లింగం ఉంది. శైవసాధువుల ఆరాధనకు ఉపయోగించినదిగ భావిస్తున్నారు.గుట్టపై సేకరించిన ఇటుకల్లో కొన్ని శాతవాహన కాలానికి చెందినవిగా గుర్తించారు.ఈ పరిశీలనలో చిత్తలూరి శివ, గద్దపాటి సుధాకర్, స్టాలిన్, గంట మల్లేష్, కుమారస్వామి, దెందె సురేష్, కక్కిరేణి శేఖర్, పొన్న సురేష్, తేలు మల్లేష్ తదితరులు సహకరించారు.చరిత్రపూర్వ జీవన విధానాలు, సమాధి సంప్రదాయం, శైవ ఆరాధన, మధ్యయుగ శిల్ప సంపదను ఒకేచోట చూపిస్తున్న "చెర్వు అన్నారం గుట్టను" రక్షిత స్మారకంగా ప్రకటించాల్సిన అవసరం ఉంది.పురావస్తు శాఖ సమగ్ర సర్వే చేపట్టి సంరక్షణ చర్యలు ప్రారంభించాలని స్థానికులు కోరుతున్నారు.

## జిన్నారం మున్సిపల్ చైర్మన్ పీఠం బీఆర్ఎస్ సొంతం
## లాంఛనంగా ముగిసిన చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నిక

**జిన్నారం, వుదయం**



జిన్నారం మున్సిపల్ పీఠాన్ని బీఆర్ఎస్ పార్టీ దక్కించుకుంది. ఇటీవల జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అత్యధిక స్థానాల్లో ఆదిత్యాన్ని ప్రదర్శించి చైర్మన్ స్థానాన్ని కాపాడుకుంది. ఈ మేరకు సోమవారం మండల పరిషత్తు కార్యాలయంలో చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియను ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అఖిలేష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ప్రక్రియలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఆరుగురు కౌన్సిలర్లు ప్రమాణ స్వీకారం చేసి వెళ్లిపోయారు. అనంతరం బీఆర్ఎస్ బిజెపికి చెందిన కౌన్సిలర్లతో అధికారులు ప్రమాణ స్వీకారాన్ని నిర్వహించారు. కాగా చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన నకిర్తి జనార్ధన్ కు సంబంధించి ఒకే ఒక్క నామినేషన్ రావడంతో అధికారులు ఎన్నిక నిర్వహించారు. బీఆర్ఎస్ కౌన్సిలర్ ఎలిమెల ప్రభాకర్ రెడ్డి జనార్దన్ పేరును ప్రతిపాదించగా మరో బీఆర్ఎస్ కౌన్సిలర్ వర్పుల పావని బలపరచడంతో చైర్మన్ ఎన్నికను అధికారులు ఏకగ్రీవంగా ప్రకటించారు. అదే విధంగా వైస్ చైర్మన్ ఎన్నికకు సంబంధించి బిజెపి అభ్యర్థి వంగేటి ప్రతాపరెడ్డి పేరు పై ఒకే ఒక్క నామినేషన్ వచ్చిందని అధికారులు తెలుపగా ప్రతాప్ రెడ్డి పేరును బిజెపి కౌన్సిలర్ కుమారస్వామి ప్రతిపాదించగా బిఆర్ఎస్ కౌన్సిలర్ భక్తుల మహేష్ యాదవ్ బలపరచడంతో వైస్ చైర్మన్ గా ప్రతాపరెడ్డి ఎన్నిక ఏకగ్రీవమైందని అధికారులు ప్రకటించారు. అనంతరం చైర్మన్ వైస్ చైర్మన్ ల తో అధికారులు ప్రమాణ స్వీకార తంతును పూర్తి చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ 14 మంది మద్దతుతో మున్సిపల్ పీఠాన్ని దక్కించుకోవడం విశేషం. జిన్నారం మున్సిపల్ కమిషనర్ తిరుపతి చైర్మన్ వైస్ చైర్మన్ లను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బీఆర్ఎస్ చైర్మన్ జనార్ధన్ పార్టీ శ్రేణులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తనకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికి పార్టీని విజయపథంలో నడిపించిన కార్యకర్తలకు నాయకులకు ఓటర్లకు మున్సిపల్ ఇంచార్జ్ పాల సాయిరాం ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఆయా పార్టీల చైర్మన్లు పట్టణంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. డీజే పాటలు జై తెలంగాణ నినాదాలు టపాకాయల శబ్దాలతో జిన్నారం పట్టణం దద్దరిల్లిపోయింది.

## గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్‌గా కుమార్ గౌడ్, వైస్ చైర్మన్‌గా చిమ్ముల సంధ్య గోవర్ధన్ రెడ్డి ఎన్నిక

**జిన్నారం, వుదయం**



గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియను ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సోమవారం మున్సిపల్ అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా సంపూర్ణ మెజారిటీతో గుమ్మడిదల మున్సిపల్ పీఠాన్ని బీఆర్ఎస్ పార్టీ సొంతం చేసుకుంది. మున్సిపల్ చైర్మన్గా కుమార్ గౌడ్, వైస్ చైర్మన్ గా చిమ్ముల సంధ్యా గోవర్ధన్ రెడ్డిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లతో అధికారులు ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్నికల అధికారులు సిబ్బంది నూతన కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్‌లో మేయర్, డిప్యూటీ మేయర్ ఏకగ్రీవ ఎన్నిక

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, వుదయం**



కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం సర్వసభ్య సమావేశం నిర్వహించబడింది. మున్సిపల్ సాధారణ ఎన్నికల అనంతరం నూతనంగా ఎన్నికైన కార్పొరేటర్ల ప్రమాణ స్వీకారం మరియు మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నికల కార్యక్రమం నియమావళి ప్రకారం నిర్వహించబడింది. సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ అధ్యక్షత వహించి,ఎన్నికైన సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. మొత్తం 60 డివిజన్లకు గాను ఎన్నికైన కార్పొరేటర్లు ప్రమాణ స్వీకారం చేశారు. సీపీఐ పార్టీకి చెందిన 22 మంది, కాంగ్రెస్ పార్టీకి చెందిన 22 మంది, బీజేపీకి చెందిన 1 ఒకరు, సీపీఎం పార్టీకి చెందిన 1 ఒకరు, స్వతంత్రంగా గెలుపొందిన 6 మంది సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన 8 మంది కార్పొరేటర్లు గైర్హాజరయ్యారు. అనంతరం మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నికల ప్రక్రియ నిర్వహించబడింది. 20వ డివిజన్‌కు చెందిన సీపీఐ కార్పొరేటర్ మూడ్ గణేష్ మేయర్‌గా, 8వ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ కార్పొరేటర్ సిరిపురపు లలితా కుమారి డిప్యూటీ మేయర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఎక్స్-అఫీషియో సభ్యులుగా సమావేశానికి హాజరైన స్థానిక శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు, ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి తమ ఓటు హక్కును వినియోగించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మేయర్ మూడ్ గణేష్ మాట్లాడుతూ, కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్లలో సమాన అభివృద్ధి సాధించేందుకు కట్టుబడి పనిచేస్తానని తెలిపారు. పట్టణంలోని మౌలిక సదుపాయాల అభివృద్ధి, పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, రహదారుల అభివృద్ధి మరియు ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానని అన్నారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునే విధంగా పారదర్శక, బాధ్యతాయుత పాలన అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఎక్స్-అఫీషియో సభ్యులు నూతనంగా ఎన్నికైన మేయర్, డిప్యూటీ మేయర్,కార్పొరేటర్లందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, కార్పొరేషన్ అభివృద్ధి కోసం సమన్వయంతో పనిచేయాలని సూచించారు.జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు అమోయ్ కుమార్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన ఐడీఓసి కార్యాలయం నుండి వెబ్‌కాస్టింగ్ ద్వారా ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించారు. ఎన్నికలు శాంతియుతంగా, పారదర్శకంగా నిర్వహించబడినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సుజాత, సంబంధిత శాఖల అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## గడ్డపోతారం మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్ ఎన్నిక

**జిన్నారం, వుదయం**



గడ్డపోతారం మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నిక సోమవారం నిర్వహించారు.ఎన్నికల అధికారి స్వప్న ఆధ్వర్యంలో ప్రక్రియను పూర్తి చేశారు. మున్సిపల్ చైర్పర్సన్ గా గద్దె సుష్మా గణేష్ చైర్ పర్సన్ గా ఎన్నికయ్యారు. వైస్ చైర్మన్గా మహేందర్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరి ఎన్నికకు సంబంధించి సంపూర్ణం మద్దతు ఉండడంతో అధికారులు చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నికను నిర్వహించి కౌన్సిలర్లతో ప్రమాణస్వీకారాన్ని ప్రక్రియను పూర్తి చేశారు.

# పోషణ అభియాన్ అద్భుత పథకం

### రీజనల్ జాయింట్ డైరెక్టర్ ఝాన్సీ లక్ష్మీబాయి
### కలెక్టరేట్ సమావేశ మందిరంలో అంగనవాడి అధికారులతో సమీక్ష సమావేశం




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫిబ్రవరి 16 (వుదయం ప్రతినిధి)స్థానిక సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నందుగల సమావేశ మందిరంలో మహిళా, శిశు, వయోవృద్ధులు మరియు వికలాంగుల సంక్షేమ శాఖ జిల్లా సంక్షేమ అధికారిని జె. స్వర్ణలత లెనీనా ఆధ్వర్యంలో వరంగల్ రీజినల్ జాయింట్ డైరెక్టర్ ఝాన్సీ లక్ష్మీబాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిరోజు ఉదయం 9 గంటలకు ప్రతి ఒక్క అంగనవాడి కేంద్రం తెరవాలని, తెరిచిన వెంటనే టీచర్, హెల్పర్, లబ్ధిదారుల హాజరు కేంద్ర రాష్ట్ర స్థాయి అప్లికేషన్లు అయినటువంటి పోషణ ట్రాకర్ మరియు న్యూట్రిషన్ హెల్త్ ట్రాకింగ్ సిస్టంలో నమోదు చేయాలని తెలిపారు. వైద్యశాఖ సమన్వయంతో అతి తీవ్ర పోషణ లోపం, పోషణ లోపం, తక్కువ బరువుతో ఉన్న పిల్లలను ప్రత్యేకంగా పర్యవేక్షించి వైద్యుల సూచనల మేరకు న్యూట్రిషన్ రీహబిటేషన్ సెంటర్కి పంపించి ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దాలన్నారు. ప్రతినెల క్రమం తప్పకుండా అత్యాధునిక సాంకేతిక పరికారాలతో పిల్లల ఎత్తు, బరువులు చూసి సరైన సమయంలో సరైన పోషణ అందించాలని కోరారు. కిశోర బాలికల కోసం రాష్ట్రంలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు క్రింద ఇందిరమ్మ అమృతం పేరుతో 14 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల ఆడపిల్లలకు మిల్లెట్స్ తో కూడిన చిక్కిలు నెల నెల అందజేయడం జరుగుతుందని తద్వారా రక్తహీనత లోపం లేకుండా ఆరోగ్యవంతులుగా ఉండడమే మన లక్ష్యం అన్నారు, నేటి బాలలే రేపటి పౌరులు కాబట్టి పౌష్టికాహార పంపిణీలో జాప్యం జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, ఎవరైనా గుత్తేదారులు పంపిణీ విషయంలో కానీ నాణ్యత విషయంలో గానీ అలసత్వం ప్రదర్శిస్తే బ్లాక్ లిస్టులో పెడతామన్నారు. ప్రతినెల షెడ్యూల్ ప్రకారం అంగనవాడి పర్యవేక్షకురాలు సూపర్వైజర్ తమ సెక్టార్ యొక్క అంగన్వాడీ కేంద్రాల సందర్శించి రాష్ట్ర పోర్టల్ ఎం ఎం అంగనవాడిలో వివరాలను నింపాలని, పూర్వ ప్రాథమిక విద్య, పౌష్టికాహార విలువలపై టీచర్లకు అవగాహన కల్పిస్తూ, పోషణ అభియాన్ పథకంలో భాగంగా తల్లుల కమిటీ, గ్రామస్తులు, గ్రామ ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో సామూహిక వేడుకలు అయినటువంటి అక్షరాభ్యాసం, అన్నప్రాసన, శ్రీమంతాలు నిర్వహిస్తూ వారిలో మరింత అవగాహన కల్పించాలని తెలిపారు. రాష్ట్రంలోని ఎక్కడ లేని విధంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ తనదైన శైలిలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని శాశ్వతంగా అంగన్వాడీ కేంద్రాలకు ఇచ్చే లబ్ధిదారులకు పౌష్టికాహారం అందించేందుకు గాను పెరటి తోట పెంపకాలు (న్యూట్రి గార్డెన్స్) నిర్మించారని దీనిని ఆదర్శంగా తీసుకొని వివిధ జిల్లాలో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిని జే. స్వర్ణలత లెనీనా, జిల్లా సిడిపివోలు ప్రసన్న లక్ష్మి, జయలక్ష్మి, తార, అరుణ కుమారి, పద్మశ్రీ, చైతన్య, సలోమి, హేమ సత్య, జ్యోతి, జిల్లా పోషణ అభియాన్ కోఆర్డినేటర్ పొనుగోటి సంపత్, జిల్లా కార్యాలయ సిబ్బంది హసీనా, భార్గవి, డి. సి .పి .ఓ హరికుమారి, చైల్డ్ లైన్ సందీప్, జిల్లా పోషణ అభియాన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మధిర మున్సిపల్ చైర్పర్సన్గా సామినేని సుజాత,వైస్ చైర్మన్గా కోన ధనికుమార్ ఎన్నిక.

**–హాజరైన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**





మధిర ఫిబ్రవరి 16, వుదయం ప్రతినిధి.మధిర మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ తన ఆధిపత్యాన్ని చాటుకుంది.పట్టణ ప్రథమ పౌరురాలిగా సామినేని సుజాత, వైస్ చైర్మన్గా కోన ధనికుమార్ ఎన్నికయ్యారు.సోమవారం మధిర ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన ఎన్నికల ప్రక్రియలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పాల్గొని తన ఎక్స్ అఫీషియో ఓటును వినియోగించుకున్నారు.మధిరలోని తన క్యాంపు కార్యాలయంలో నూతనంగా గెలిచిన కాంగ్రెస్ కౌన్సిలర్లను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సాదరంగా ఆహ్వానించారు. భారీ మెజారిటీతో విజయం సాధించినందుకు వారిని అభినందించిన ఆయన, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పట్టణ అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని సూచించారు .అనంతరం క్యాంపు కార్యాలయం నుంచి కౌన్సిలర్లతో కలిసి ఎంపీడీవో కార్యాలయానికి చేరుకున్నారు .?ప్రమాణ స్వీకారం ఎక్స్ అఫీషియో ఓటు
ఎంపీడీవో కార్యాలయంలో ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో నూతన కౌన్సిలర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక కోసం జరిగిన ప్రక్రియలో భట్టి విక్రమార్క తన ఎక్స్ అఫీషియో ఓటును వేశారు. మెజారిటీ సభ్యుల మద్దతుతో చైర్పర్సన్ పదవికి సామినేని సుజాత, వైస్ చైర్మన్ పదవికి కోన ధని కుమార్ ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి నవీన్ బాబు అధికారికంగా ప్రకటించారు.?అభివృద్ధికి బాటలు వేస్తాం భట్టి విక్రమార్క.ఎన్నిక అనంతరం భట్టి విక్రమార్క మాట్లాడుతూ మధిర మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు.సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేరేలా చూస్తామని,ప్రజలు కాంగ్రెస్ పార్టీపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండాహొపని చేయాలని కౌన్సిలర్లకుసూచించారు.నూతనంగా ఎన్నికైన పాలకవర్గానికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

## 28వ వార్డు విజేత తోట జ్యోతి శ్రీనివాస్కు అభిమానుల అభినందనలు



కోదాడ, ఫిబ్రవరి వుదయం జిల్లా ప్రతినిధి :కోదాడ పట్టణంలో ఈ నెల 11న జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో 28వ వార్డు నుండి భారీ మెజారిటీతో గెలుపొందిన తోట జ్యోతి శ్రీనివాస్ సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం ఆమె నివాసంలో అభిమానులు, కార్యకర్తలు భారీ కేక్ కట్ చేసి ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా తోట జ్యోతి శ్రీనివాస్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి వార్డు కౌన్సిలర్గా గెలిపించిన ప్రతి ఓటరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి సహకారంతో వార్డు అభివృద్ధికి అవసరమైన నిధులు సమకూర్చుకుని, ప్రాధాన్యతా పనులు చేపట్టి ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పొనుగోటి సైదులు, కొమ్ము వెంకటేష్, బండ్ల దాసు, మహేష్, నరసింహారావు, నవీన్, పీకే శ్రీను, పైడిమర్రి వెంకన్న, కంబాల వీరబాబు, వేణు తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ మున్సిపాలిటీలో చైర్పర్సన్, వైస్ చైర్పర్సన్ ఎన్నికలు ఏకగ్రీవం



నిర్మల్ జిల్లా 16 ఫిబ్రవరి 2026 (వుదయం ప్రతినిధి)నిర్మల్ మున్సిపాలిటీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన చైర్పర్సన్, వైస్ చైర్పర్సన్ ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా పూర్తైంది. జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ నియమించిన అధికారిగా పంచాయతీరాజ్ అధికారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉదయం 11 గంటలకు ప్రత్యేక సమావేశం జరిగింది.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన 42 మంది కౌన్సిలర్లు ప్రమాణ స్వీకారం చేశారు. సమావేశానికి జనరల్ అబ్జర్వర్ వీరారెడ్డి హాజరయ్యారు. కోరం పూర్తి కావడంతో చైర్పర్సన్, వైస్ చైర్పర్సన్ ఎన్నికలను ఏకగ్రీవంగా నిర్వహించారు.చైర్పర్సన్గా అప్పాల కావ్య ఎన్నికయ్యారు. ప్రతిపాదకుడిగా కత్తి నరేందర్, బలపరిచిన వారిగా ఎం.డి. ఇమాన్ ఉల్లా ఉన్నారు.వైస్ చైర్పర్సన్గా అప్పాల గణేష్ చక్రవర్తి ఎన్నికయ్యారు. ప్రతిపాదకుడిగా తాజ్ అద్దీన్, బలపరిచిన వారిగా గొల్లా గోపినాథ్ ఉన్నారు.ప్రత్యేక అధికారి ఎన్నిక ఫలితాలను అధికారికంగా ప్రకటించి సమావేశాన్ని ముగించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, డి.ఈ. హరి భువన్, తాహసిల్దార్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# చందేపల్లిలో అంగరంగ వైభవంగా శ్రీ భవానీ సిద్దేశ్వర స్వామి దివ్య కళ్యాణ మహోత్సవం





యాదాద్రి భువనగిరి ఫిబ్రవరి వుదయం జిల్లా ప్రతినిధి : మోటకొండూరు మండలం చందేపల్లి గ్రామంలో శ్రీ సిద్ధేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ సిద్ధేశ్వర స్వామి 20వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు రెండవ రోజు ఘనంగా జరిగాయి. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఉదయం ఉపవాస దీక్షకులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ధ్వజారోహణం మరియు సిద్ధేశ్వర స్వామికి ప్రత్యేక అభిషేక పూజలు, బిల్వార్చనము మంత్రపుష్పము మంగళహారతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. రాత్రి 9:45 గంటలకు శ్రవణా నక్షత్రయుక్త మేష లగ్న పుష్కరాంశ సుముహూర్తమున శ్రీ భవానీ సిద్ధేశ్వర స్వామి దివ్య కళ్యాణ మహోత్సవ కార్యక్రమం ఆలయ ధర్మకర్తలు సుదగాని భారతమ్మ జయరాములు గౌడ్, సుదగాని మంజుల మల్లేష్ గౌడ్ కన్నుల పండుగగా నిర్వహించారు. అనంతరం రథోత్సవం గ్రామ ప్రజలు యువకులు మహిళలు చిన్నారులు వైభవంగా నిర్వహించారు. అనంతరం ఆలయ ధర్మకర్తలను సర్పంచ్, ఉప సర్పంచ్, గ్రామ పెద్దలు యువకులు ఘనంగా సన్మానించారు. సర్పంచ్ ఉప సర్పంచ్ లను ఆలయ ధర్మకర్తలు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సిద్ధాంత కళాప్రపూర్ణ బ్రహ్మశ్రీ దైవజ్ఞ సత్యనారాయణ శాస్త్రి సిద్ధాంతి, పండిత్ ఆకుల కోటేశ్వర్ వీరశైవ ఆలయ ప్రధాన అర్చకులు, సర్పంచ్ బోట్ల నగేష్, ఉప సర్పంచ్ ఏనుగు అంజిరెడ్డి, వార్డు సభ్యులు గంగరాజు నాగరాజు, దుధిపాల జ్యోతి, బోట్ల సంజీవ, కందారపు మంజుల, గ్రామ ప్రజలు యువకులు మహిళలు చిన్నారులు భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు అయ్యారు.

## సత్తుపల్లి బిఆర్ఎస్ వార్డ్ కౌన్సిలర్ గా ప్రమాణ స్వీకారం



సత్తుపల్లి ఫిబ్రవరి 15 (వుదయం ప్రతినిధి)సత్తుపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో నేడు బిఆర్ఎస్ పార్టీ నుండి గెలుపొందిన కూసంపూడి మహేష్ 14 వార్డు, విరపనేని రాధిక 2వ వార్డ్,మీర్జా జాన్ మహమ్మద్ 11వ వార్డు, జొన్నలగడ్డ లత 12వ వార్డ్, కొత్తూరు తులసి 17వ వార్డ్, బెల్లంకొండ రాము 20వ వార్డ్
కౌన్సిలర్లు గా ప్రమాణస్వీకారం చేశారు.

# గోదావరి పుష్కరాల ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలి...

### గోదావరి పుష్కరాల ప్రణాళికపై ప్రాథమికంగా సమీక్షన...
### జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్



జగిత్యాల ఫిబ్రవరి 16 (వుదయం ప్రతినిధి) కలెక్టరేట్లోని మిని సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశంలో జూలై 2027లో రానున్న గోదావరి పుష్కరాలను దక్షిణ భారత కుంభమేళాగా ఘనంగా నిర్వహించేందుకు రెవిన్యూ మున్సిపల్ పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ దేవదాయ శాఖ విద్యుత్ శాఖ సంబంధిత శాఖల అధికారులు సమన్వయం చేసుకుంటూ పుష్కరాలకు ముందస్తు ఏర్పాట్లకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ అధికారులను ఆదేశించారు ఈ సందర్భంగా వివిధ శాఖల వారిగా అధికారులను పుష్కరాలకు శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు చేయడానికి అవసరమైన ఎలాంటి ముందస్తు చర్యలు ప్రణాళికల తయారు చేసిన అంశాల గుర్తు అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలోని గోదావరి తీరం వెంట ఉన్న ప్రధాన ఆలయాల అభివృద్ధికి ముఖ్యంగా ధర్మపురి కోటిలింగాల ఆలయాలకు ప్రాధాన్యతనిచ్చి మాస్టర్ ప్లాన్ రూపొందించాలని సంబంధించిన అధికారులను ఆదేశించారు పుష్కరాల ఏర్పాట్లు రాబోయే భక్తుల రద్దీని అంచనా వేసుకొని మౌలిక వసతులు కల్పించాలని సూచించారు ఇదివరకు సమర్పించిన నివేదికలను మండలం స్థాయిలో మరొకసారి సమీక్షించి వారం రోజుల్లో పూర్తి స్థాయిలో సమగ్ర నివేదికలను అందించాలని అధికారులను ఆదేశించారు పుష్కర స్నానాలు ఆచరించేందుకు వచ్చే లక్షలాది భక్తులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా తగు సదుపాయాలు కల్పించేందుకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు 2027లో జులై నెలలో ప్రారంభం కానున్న గోదావరి పుష్కరాలకు శాశ్వతమైన అన్ని రకాల మౌలిక వసతులు ఆలయాల అభివృద్ధి చేపట్టబోయే అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు జిల్లాలో ప్రవేశించే గోదావరి నది తీరం వెంట ప్రాంతాల్లో పుష్కర ఘాట్లను నూతనంగా అవసరం ఉన్న చోట్ల పుష్కర ఘట్లు ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఉంటుందని అధికారులకు సూచించారు పుష్కర స్నానాలకు వీలుగా ఉండే గోదావరి తీర ప్రాంతాలను అభివృద్ధి చేయాలని చెప్పారు ఒకే రోజు రెండు లక్షలకు పైన భక్తులు పుష్కర ఘాట్లకు తరలివచ్చినా ఇబ్బంది లేకుండా రోడ్లు రహదారుల నిర్మాణంతో పాటు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా వాహనాల పార్కింగ్ తాగు నీరు స్నానాల ఘాట్లతో పాటు భక్తులకు అవసరమైన వసతి సదుపాయాలన్నీ ఉండేలా ప్లాన్ చేయాలని ఆదేశించారు సంబంధిత శాఖ అధికారులు సమన్వయంతో జిల్లాలోని గోదావరి పుష్కరాలకు సంబంధించిన సమగ్ర ప్రణాళిక అందించాలని కోరారు

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లు బిఎస్ లత బి రాజ గౌడ్ ఆర్డీవో డిఎస్పీ (ఎస్పి) జిల్లా సంబంధిత శాఖల ఎస్ ఈ ఈఈ డిఈ లు కలెక్టరేట్ ఏవో ఎంపిడివోలు మున్సిపల్ కమిషనర్, ధర్మపురి ఆలయ ఈ వో తదితరులు పాల్గొన్నారు

# డంపింగ్డంపింగ్ యార్డును నివాసాలకు దూరంగా తరలించాలి:దొంతి వీరాచారి,

**సిపిఎం గ్రామ కార్యదర్శి.**




మధిర ఫిబ్రవరి 16, వుదయం ప్రతినిధి.మధిర మండలం సిరిపురం గ్రామంలో ఇళ్లకు చాలా దగ్గరగా ఉన్న చెత్త డంపింగ్ యార్డ్ ను వెంటనే గ్రామ నివాసాలకు దూరంగా తరలించాలని డిమాండ్ చేస్తూ గ్రామస్తులు స్థానిక పంచాయతీ కార్యదర్శి కి మరియు సర్పంచ్ కి వినతిపత్రం ద్వారా తన సమస్యను తెలియజేశారు. డంపింగ్ యార్డ్ చుట్టుపక్కల నివసించే వారందరికీ భరించలేని దుర్వాసన,దోమలు వల్ల ప్రజలు చాలా తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారు.దీంతోపాటు డంపింగ్ యార్డ్ ఉన్న స్థలం చాలా పెద్ద గొయ్యిలో ఉండటంవల్ల వర్షాకాలానికి మొత్తం నీటితో నిండిపోయి సంవత్సరం అంతా గుంటలలో నీరు అలాగే ఉండిపోతుంది.దీనివల్ల అండర్ గ్రౌండ్ వాటర్ కలుషితం అయిపోయి ఆ చుట్టుపక్కల నివసించే ఇళ్లలోని బోర్ వాటర్ రంగు,వాసన మారిపోయి,ఆ నీరు వాడటం వల్ల చర్మ వ్యాధులు తరచూ అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి.కనీసం రోజువారి అవసరాలకు కూడా వాడుకోవడానికి వీలు లేకుండా ఉంది. ఈ డంపింగ్ యార్డ్ చుట్టూ సుమారు 60 కుటుంబాల వారికి చాలా తీవ్రమైన సమస్యగా ఉంది. దయచేసి మా సమస్యను త్వరగా పరిష్కరించాలని సిపిఎం పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి మరియు రెండో వార్డ్ మెంబర్ దొంతి వీరాచారి విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో కుడుపుగంటి సురేష్,పొర్ల గోపి,మంద్రస్ గోపి,కేతవరపు రఘు పొర్ల తిరుపతి రావు,మద్రాసి నరేష్ ,దూదేకుల సైదులు ,పరస హనుమంతురావు,దేవరకొండ శీను,చిన్న హుస్సేన్,మంద్రాసి జాను పైడిపల్లి లక్ష్మం,వెంకట్రామ, గ్రామస్తులు పాల్గొన్నారు.

# హనుమాన్ ఆలయం వద్ద భక్తులకు అన్నదానం



నిజాంసాగర్, ఫిబ్రవరి 16(వుదయం ప్రతినిధి): నిజాంసాగర్ మండలంలోని మాగి గ్రామంలో గల హనుమాన్ ఆలయం వద్ద మాగి గ్రామస్థుడు, వుదయం దినపత్రిక నిజాంసాగర్ మండల ప్రతినిధి గుర్రపు చంద్రకళ – వెంకటేశం దంపతులు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆదివారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని సోమవారం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అంతకుముందు వారు కుటుంబ సభ్యులతో కలిసి ఆలయంలో ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి మధు పంతులు వేద మంత్రాల నడుమ స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మాగి గ్రామ సర్పంచు గుర్రపు సుమిత్ర శ్రీనివాస్, ఉపసర్పంచు మెంగారం కవిత పండరి, మున్నూరుకాపు అధ్యక్షుడు, పెద్దలు, నారాయణ, ముదిరాజ్ నాయకుడు సుధర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## శివనామస్మరణలతో ముగిసిన శివరాత్రి బ్రహ్మోత్సవాలు



కొండపాక ఫిబ్రవరి 16(వుదయం ప్రతినిధి): మండల కేంద్రంలోని మహిమాన్విత రుద్రేశ్వరాలయంలో సోమవారం రోజు శివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలు మహా అన్నదానం కార్యక్రమంతో ముగిశాయి. ఉత్సవాలలో భాగంగా ఆదివారం రాత్రి శివపార్వతుల కళ్యాణం కన్నుల పండుగగా వేలాది మంది భక్తుల శివనామస్మరణతో దేవాలయ ప్రాంగణం మారుమోగింది. సోమవారం సహస్ర ఘటాలకు పూజలు నిర్వహించి భక్తులు స్వామి వారికి అభిషేకం చేశారు.అనంతరం అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ అనంతల శమ్మోహన్ కార్యదర్శి వెంకటరమణ శర్మ , రేణికింది బాలయ్య, కనక రాములు, రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే మర్పడగా క్షేత్రంలో శివరాత్రి బ్రహ్మోత్సవాలు సోమవారం ముగిశాయి. క్షేత్ర నిర్వాహకులు హరినాథ్ శర్మ ఆధ్వర్యంలో రాత్రి శివ పార్వతి కళ్యాణం ఘనంగా నిర్వహించారు దేవాలయం ఆవరణలో పెద్దపట్నం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పూర్ణాహుతి అన్న ప్రసాద వితరణతో కార్యక్రమాలు ముగిశాయి.

# బెదిరింపులతో అధికారంలోకి రావాలని చూస్తున్న మంత్రి వివేక్

- అభివృద్ధి లేదు,ఆగడాలకే మొదటి ప్రాధాన్యత
- చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్
- సిపిఐ పార్టీ డబ్బుకు ప్రలోభాలకు లొంగదు...
- సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కలవేన శంకర్, ఏఐటియుసి అధ్యక్షులు సీతారామయ్య




రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 16 (వుదయం ప్రతినిధి): చెన్నూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలంటే ఈ ప్రాంతానికి ఒక ఫ్యాక్టరీ తీసుకువచ్చి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశం కల్పించేలా చొరవ తీసుకోవలె తప్ప రాజ్యాంగబద్ధంగా గెలుపొందిన కౌన్సిలర్లను కొనుక్కోవాలని చూడకూడదని చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ మంత్రి వివేక్ వెంకటస్వామి కి సూచించారు. సోమవారం మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ నివాసంలో నూతనంగా గెలిచిన బిఆర్ఎస్, సిపిఐ పార్టీలకు చెందిన 14 మంది కౌన్సిలర్లు, సిపిఐ నాయకులతో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బాల్క సుమన్ మాట్లాడారు. క్యాతన్ పల్లి మున్సిపాలిటీ చైర్ పర్సన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్ల ప్రమాణస్వీకారం ఉన్న నేపథ్యంలో బిఆర్ఎస్, సిపిఐ పార్టీల కాన్సిలర్లను మున్సిపల్ కార్యాలయం కు వెళ్లకుండా పోలీసులు అడ్డుకున్నారని, ఈరోజు ఒక దుర్దినంగా మిగిలిపోతుందని అన్నారు. పోలీసులు ఖాకీ బట్టలు వేసుకొని కాంగ్రెస్ కండువా కప్పుకున్నట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజల చేత ఎన్నుకోబడిన 14 మంది కౌన్సిలర్లను ప్రమాణ స్వీకారానికి తీసుకెళుతున్న నేపథ్యంలో పోలీసులు అడ్డుకోవడం ఒక దుశ్చర్యలా ఉందని అన్నారు. మా కౌన్సిలర్ల ఇండ్లలోకి పోలీసులు ఎందుకు వెళ్తున్నారో వివరణ ఇవ్వాలని అన్నారు. ఈరోజు ఎన్నిక వాయిదా పడాలని మంత్రి వివేక్ ఆదేశాలు ఇచ్చినట్లు ఈ ప్రాంత కాంగ్రెస్ నాయకుల తీరు కనబడుతుందని దుయ్యబట్టారు. మంత్రి ఈ ప్రాంతానికి కొత్త సాంప్రదాయం తీసుకొస్తున్నారని అన్నారు. 22 స్థానాలకు గాను 14 స్థానాలు కైవసం చేసుకుని చైర్ పర్సన్, వైస్ చైర్మన్ పదవులకు అర్హులై ఉండి కూడా కాంగ్రెస్ నాయకుల తీరు, పోలీసుల తీరుతో ప్రమాణ స్వీకారానికి వెళ్లలేని పరిస్థితిలో ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్, సిపిఐ పార్టీల పక్షాన ఖండిస్తున్నామని మంగళవారం జరగనున్న ఎన్నిక సజావుగా జరిగేలా అధికారులు అందరూ సహకరించాలని కోరారు. జిల్లా కలెక్టర్, రామగుండం పోలీస్ కమిషనర్ కు వినతి పత్రాలు సైతం అందిస్తామని తెలిపారు. పొత్తు ధర్మాన్ని వీడమని, సిపిఐ పార్టీ డబ్బుకు ప్రలోభాలకు లొంగదని ఎట్టి పరిస్థితుల్లోనైనా క్యాతన్ పల్లి మున్సిపాలిటీలో బిఆర్ఎస్ పార్టీకి మద్దతుతోనే ముందుకు వెళ్తామని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కలవేన శంకర్,ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ లు స్పష్టం చేశారు.

# శివక్షేత్రాల్లో ఎమ్మెల్యే కవ్వంపల్లి ప్రత్యేక పూజలు



మానకొండూర్ ఫిబ్రవరి 16 (వుదయం ప్రతినిధి): ఇల్లంతకుంట మండలం అనంతగిరి గ్రామంలోని శ్రీ దుబ్బ రాజరాజేశ్వరస్వామి ఆలయంలో మహాశివరాత్రి జాతరలో భాగంగా సోమవారం నిర్వహించిన శాంతిహోమం, బలిహరణం, మహా పూర్ణాహుతి కార్యక్రమాల్లో మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకు ముందు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లికి ఆలయ పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. తదుపరి ఎమ్మెల్యేకు స్వామివారి చిత్రపటాన్ని అందించి ఆశీర్వచనాలు అందజేశారు. ఎమ్మెల్యే వెంట ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు ఊట్కూరి వెంకటరమణారెడ్డి, పార్టీ నాయకులు ఐరెడ్డి మహేందర్ రెడ్డి, ఎల్లందుల ప్రసాద్, కోలపురి అంతగిరి, సురేందర్ రెడ్డి, పాశం రాజేందర్, సుధగోని తిరుపతి గౌడ్, కేతిరెడ్డి వెంకటరెడ్డి, నవీన్, వల్లంపట్ల అనిల్, ఎం.రాజు,ప్రభాకర్, వెంకట్ తోపాటు ఆలయ అర్చకులు పవన్ శర్మ, విఠల్ శర్మ తదితరులు పాల్గొన్నారు. ఇల్లంతకుంట మండల కేంద్రంలోని శ్రీ గంగాధర క్షేత్రంలో మహా శివరాత్రోత్సవాల్లో భాగంగా సోమవారం మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హాజరై స్వామివారికి అభిషేకంతోపాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకు ముందు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి ఆలయ అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అనంతరం తీర్థప్రసాదాలతోపాటు అశీర్వచనాలు అందజేశారు. అదుపరి ఆయన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే వెంట ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు ఊట్కూరి వెంకటరమణారెడ్డి, స్థానిక సర్పంచ్ రాజుతోపాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ పై నమ్మకంతో 13మందిని గెలిపించిన పరకాల పట్టణ ప్రజలకు కృతజ్ఞతలు.

- ప్రజలు మెచ్చేలా పాలన చేసేలా కృషి చేస్తా..
- ఎమ్మెల్యే రేవూరి..



పరకాల ఫిబ్రవరి 16 (వుదయం ప్రతినిధి): పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి మీడియా మిత్రుల సమావేశాన్ని నిర్వహించారు. అంతకుముందు కాంగ్రెస్ పార్టీ పై నమ్మకం విశ్వాసంతో 13మందిని గెలిపించిన పరకాల పట్టణ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పరకాల మున్సిపాలిటీ నూతన పాలకవర్గం ప్రజలు మెచ్చేలా పాలన చేసేలా కృషి చేస్తానని,పరకాల శాసనసభ్యులుగా నా బాధ్యత పెరిగింది,పరకాల ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టారు. పరకాల మున్సిపల్ చైర్మన్ గా పావ శెట్టి సునీల్ ని, వైస్ చైర్మన్ గా ఏకు దివ్య విద్యాసాగర్ ను ఎన్నుకున్నామన్నారు. గత రెండు సంవత్సరాలలో పట్టణాభివృద్ధికి తాను కృషి చేస్తున్న తీరుకు తీర్పుగా పట్టణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అధికారాన్ని ఇచ్చారు. మురికి వాడలుగా ఉన్న పరకాల పట్టణాన్ని దాదాపు 38 కోట్లతో ఇప్పటికే అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని, మరో 35 కోట్లతో డ్రైనేజీ వ్యవస్థ, సిసి రోడ్ లను నిర్మించి పరకాల పట్టణాన్ని మోడల్ మున్సిపాలిటీగా అభివృద్ధి చేస్తా.ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం మంచినీరు, డ్రైనేజీ, రోడ్ల వచ్చే రెండు సంవత్సరాలలో పూర్తి చేస్తా పరకాల పట్టణాన్ని గత పాలకుల నిర్లక్ష్యంతో వెనుకబడింది, జిల్లా స్థాయికి ఎదగాల్సిన పట్టణం అభివృద్ధిలో వేనుకబడినది అన్నారు. జిల్లాస్థాయిలో పరకాల పట్టణాన్ని అభివృద్ధి చేస్తా, ప్రజలకు మౌలిక వసతులు కల్పించి అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.విద్యారంగంలో అభివృద్ధి చేసేందుకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటుచేసి ప్రజల మూమెంట్ ని పెంచుతానన్నారు. ఐటిఐ, టాస్క్, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేయబోతున్నాం. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం కోసం నిర్మించిన భవనమును ఇండోర్ స్టేడియం లో ఏర్పాటు చేస్తానని, మార్కెటింగ్ క్రయవిక్రయాలు పెంచి పరకాల పట్టణ రూపురేఖలు మారుస్తానన్నారు. నూతన పాలకవర్గం ప్రజలు మెచ్చేలా పాలన చేసేలా కృషి చేస్తానన్నారు. రాజకీయాలలో నైతిక విలువలు ఉండాలి,కాంగ్రెస్ కు 13 స్థానాలు, బిఆర్ఎస్ కి ఆరు స్థానాలు పరిమితం చేశారు.. అయినప్పటికీ గెలిచిన మా వారిని ప్రలోభాలకు గురి చేసే ప్రయత్నం టిఆర్ఎస్ నాయకులు చేయడం సిగ్గుచేటు అన్నారు.బిఆర్ఎస్,బిజెపి నాయకులు కుట్రపూరిత ఆలోచనలతో కాంగ్రెస్ పార్టీని దెబ్బ కొట్టాలని కొందరు ప్రయత్నం చేసిన వారి ఆటలు సాగలేదు అన్నారు.పరకాల నియోజకవర్గంలో రౌడీయిజాన్ని చట్టపరంగా ఉక్కుపాదంలా అణచివేస్తా అన్నారు.

# బిజెపి కౌన్సిలర్ అభ్యర్థి సస్పెండ్ చేయాలని రాష్ట్ర అధిష్టానానికి ఫిర్యాదు

మెట్ పల్లి ఫిబ్రవరి 16 (వుదయం విలేఖరి) జగిత్యాల జిల్లా మెట్పల్లి మున్సిపాలిటీ పరిధిలోని 18 వ వార్డుకు చెందిన బిజెపి కౌన్సిలర్ చెట్లపల్లి మీనా మున్సిపల్ చైర్మన్ ఎన్నికల్లో బిజెపి పార్టీకి వ్యతిరేకంగా కాంగ్రెస్కు మద్దతు ఓటు వేసి విప్పు ధిక్కరించినందుకు కౌన్సిల్ సభ్యులు చెట్లపల్లి మీనా ఆమె భర్త బిజెపి పార్టీ నాయకులు చట్టపల్లి సుఖేందర్ గౌడ్ లను పార్టీ నుండి సస్పెండ్ చేయాలని పార్టీ రాష్ట్ర అధిష్టానానికి ఫిర్యాదు చేయడం జరిగింది. పార్టీకి వ్యతిరేకంగా కార్యకలాపాలకు పాల్పడిన వారు ఎవరైనా సరే చర్యలు తప్పవని జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు హెచ్చరించారు.

# జిల్లా బిజెపి అధ్యక్షుడి ఇంటిపై బీజేపీ కార్యకర్తల దాడి...

మెట్ పల్లి ఫిబ్రవరి 16 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు ఇంటిపై బీజేపీ కార్యకర్తలు దాడి చేశారు మున్సిపల్ పాలకవర్గం కొలువు దీరిన అనంతరం మెట్పల్లి పట్టణంలోని యాదగిరి బాబు ఇంటికి చేరుకున్న బీజేపీ కార్యకర్తలు ఇంటిలోని ఫర్నిచర్ ధ్వంసం చేశారు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు.

# డి సి సి అధ్యక్షుడి అడ్డగింత

- విప్ జారీకి వెళుతుండగా పోలీసులు అడ్డుకున్నారు...
- మంచిర్యాల డిసిసి అధ్యక్షుడు రఘునాథ్ రెడ్డి



రామకృష్ణాపూర్/ ఫిబ్రవరి 16 (వుదయం ప్రతినిధి): క్యాతన్ పల్లి మున్సిపాలిటీ ఎన్నికల్లో గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లకు కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు విప్ జారీ చేసేందుకు మున్సిపాలిటీ కార్యాలయం లోకి వెళుతుండగా అకారణంగా పోలీసులు అడ్డుకున్నారని మంచిర్యాల డిసిసి అధ్యక్షులు పి రఘునాథరెడ్డి ఆరోపించారు. పోలీసుల సూచనల మేరకు మున్సిపాలిటీ కార్యాలయం నుండి బయటకు వచ్చి టెంట్ వద్ద కూర్చున్నానని ఆయన వివరించారు. గొడవలకు ఆస్కారం లేకుండా పోలీసులకు పూర్తిగా సహకరిస్తున్నామని స్పష్టం చేశారు. ప్రశాంత వాతావరణంలో చైర్ పర్సన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారాలు జరిగేలా కృషి చేస్తామని తెలిపారు.

# ఎమ్మెల్యేను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే.



పరకాల ఫిబ్రవరి 16 (వుదయం ప్రతినిధి): పరకాల మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ని గెలిచిన సందర్భంగా పరకాల నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ని శాలువతో సన్మానించిన మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ నాయకులు మొలుగూరి బిక్షపతి మరియు పావుశెట్టి వెంకటేశ్వర్లు మరియు జాఫర్ రిజ్వి కాంగ్రెస్ సీనియర్ నాయకులు పలువురు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజు ఖమ్మంలో పగడాలకు పరామర్శ



ఖమ్మం బ్యూరో, ఫిబ్రవరి 16 (వుదయం): బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఖమ్మం జిల్లా కారాగారంలో ఉన్న పార్టీ నగర శాఖ అధ్యక్షుడు పగడాల నాగరాజును పరామర్శించారు. ఖమ్మం పోలీసులు ఇటీవల నాగరాజుపై అక్రమ కేసులు బనాయించి జైల్లో వేసిన విషయం తెలిసిందే.ఎంపీ రవిచంద్ర సోమవారం మధ్యాహ్నం ఖమ్మం జిల్లా జైలుకు వెళ్లి నాగరాజును పరామర్శించి మనోధైర్యమిచ్చారు.

# మండల పంచాయతీ అధికారి (FAC)గా ఎరుకొండ కోటయ్య బాధ్యతలు స్వీకారం



చండూరు, ఫిబ్రవరి 16 ( వుదయం విలేఖరి): చండూరు మండలంలో మండల పంచాయతీ అధికారి (FAC)గా అధికారికంగా బాధ్యతలు స్వీకరించిన బంగారిగడ్డ పంచాయతీ కార్యదర్శి ఎరుకొండ కోటయ్యకు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. మండల అభివృద్ధి పరిపాలనలో కీలక బాధ్యతలు నిర్వర్తించే ఈ పదవిని స్వీకరించడం పట్ల అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను పారదర్శకంగా, సమర్థవంతంగా అమలు చేయడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల బలోపేతం, పారిశుధ్య నిర్వహణ, తాగునీటి సమస్యల పరిష్కారం, గ్రామ సచివాలయ వ్యవస్థ పటిష్టతపై ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. గ్రామ పంచాయతీలతో సమన్వయం పెంపొందిస్తూ ప్రజలకు త్వరితగతిన సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటానని, ప్రజల సహకారంతో మండలాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, సిబ్బంది ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# హుస్నాబాద్ మున్సిపల్ పీఠం కాంగ్రెస్ కైవసం

- చైర్‌పర్సన్‌గా దండి లక్ష్మి, వైస్ చైర్‌పర్సన్‌గా చిత్తారి పద్మ ఏకగ్రీవ ఎన్నిక
- పంతం నెగ్గించుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్



హుస్నాబాద్ ఫిబ్రవరి 16 (వుదయం): హుస్నాబాద్ మున్సిపాలిటీ నూతన పాలకవర్గ ఎన్నిక ప్రక్రియ సోమవారం ప్రశాంతంగా ముగిసింది. మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో చైర్‌పర్సన్‌గా దండి లక్ష్మి, వైస్ చైర్‌పర్సన్‌గా చిత్తారి పద్మ రవీందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ తరఫున వీరిద్దరి పేర్లను కౌన్సిల్ సభ్యులు ప్రతిపాదించగా, సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. దీంతో ఎన్నికల ప్రత్యేక అధికారి, ఆర్డీవో రామ్మూర్తి వీరిద్దరి ఎన్నికను అధికారికంగా ప్రకటించి, వారిచే ప్రమాణ స్వీకారం చేయించారు. చైర్‌పర్సన్ పదవికి 14వ వార్డు సభ్యురాలు దండి లక్ష్మి పేరును చెన్నమేని అనూష ప్రతిపాదించగా, ఆకుల రజిత, కేశవేని రమేష్, శోభన్ బాబు బలపరిచారు.

అదేవిధంగా వైస్ చైర్‌పర్సన్ పదవికి 7వ వార్డు సభ్యురాలు చిత్తారి పద్మ రవీందర్ పేరును పిల్లి తిరుపతి ప్రతిపాదించగా, వర ప్రసాద్, బొలిశెట్టి రాజు, వైద్యం కిరణ్ ప్రసాద్ సమర్థించారు. ఇతర పోటీదారులు ఎవరూ లేకపోవడంతో వీరి ఎన్నిక ఏకగ్రీవమైంది. ఈ సమావేశానికి 20 మంది సభ్యులతో పాటు ఎక్స్‌అఫిషియో సభ్యులు హాజరయ్యారు. పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం చైర్‌పర్సన్ దండి లక్ష్మి మాట్లాడుతూ.. ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ హుస్నాబాద్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పట్టణంలో తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, విద్యుత్ వంటి మౌలిక వసతుల మెరుగుదలతో పాటు పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారిస్తామని స్పష్టం చేశారు. మహిళలు, యువత, పేదల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ, అందరి సమన్వయంతో పట్టణాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామన్నారు. వైస్ చైర్‌పర్సన్ చిత్తారి పద్మ మాట్లాడుతూ చైర్‌పర్సన్‌తో కలిసి సమన్వయంతో పనిచేస్తూ అభివృద్ధి పనులను వేగవంతం చేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని నూతన పాలకవర్గానికి అభినందనలు తెలిపారు.

# ఆదర్శ మున్సిపాలిటీగా అశ్వారావుపేట ను తీర్చిదిద్దేందుకు అందరూ సమిష్టిగా పనిచేయాలి

- ఎమ్మెల్యే జారె
- నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం




అశ్వారావుపేట ఫిబ్రవరి 16(వుదయం ప్రతినిధి): ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అధ్యక్షతన అశ్వారావుపేట నూతన మున్సిపాలిటీ తొలి చైర్మన్‌గా ఎన్నికైన జూపల్లి శశికళ , వైస్ చైర్మన్‌గా ఎన్నికైన జూపల్లి రమేష్ బాబు మరియు మిగిలిన 15 మంది కౌన్సిలర్ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం మున్సిపాలిటీ భవనం నందు ఘనంగా నిర్వహించబడింది ఈ కార్యక్రమంలో నూతన చైర్మన్ వైస్ చైర్మన్ మరియు కౌన్సిలర్‌లకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు ప్రజలు తమపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం ప్రతి ప్రజాప్రతినిధి ప్రధాన బాధ్యత అని ఆయన పేర్కొన్నారు మున్సిపాలిటీ అభివృద్ధే తన లక్ష్యమని రాజకీయ భేదాభిప్రాయాలు పక్కన పెట్టి ప్రజా సమస్యల పరిష్కారంలో ఏకమై పని చేయాలని ఆయన సూచించారు స్వార్థ ప్రయోజనాలు కాకుండా ప్రజాహితాన్ని ముందుంచుకుని పారదర్శకంగా నిబద్ధతతో సేవ చేయాలని నూతన ప్రజాప్రతినిధులకు హితవు పలికారు. అశ్వారావుపేట మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని పట్టణంలో మౌలిక వసతుల అభివృద్ధి పరిశుభ్రత తాగునీరు వీధిదీపాలు డ్రైనేజీ వంటి సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు.

# మధిర మున్సిపల్ ?చైర్‌పర్సన్‌గా సామినేని సుజాత,వైస్ చైర్మన్‌గా కోన ధనికుమార్ ఎన్నిక.

- హాజరైన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఎక్స్ అఫీషియో ఓటు వినియోగం.



మధిర ఫిబ్రవరి 16, వుదయం ప్రతినిధి.మధిర మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ తన ఆధిపత్యాన్ని చాటుకుంది.పట్టణ ప్రథమ పౌరురాలిగా సామినేని సుజాత, వైస్ చైర్మన్‌గా కోన ధనికుమార్ ఎన్నికయ్యారు.సోమవారం మధిర ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన ఎన్నికల ప్రక్రియలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పాల్గొని తన ఎక్స్ అఫీషియో ఓటును వినియోగించుకున్నారు.మధిరలోని తన క్యాంపు కార్యాలయంలో నూతనంగా గెలిచిన కాంగ్రెస్ కౌన్సిలర్లను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సాదరంగా ఆహ్వానించారు. భారీ మెజారిటీతో విజయం సాధించినందుకు వారిని అభినందించిన ఆయన, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పట్టణ అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని సూచించారు. అనంతరం క్యాంపు కార్యాలయం నుంచి కౌన్సిలర్లతో కలిసి ఎంపీడీవో కార్యాలయానికి చేరుకున్నారు.?ప్రమాణ స్వీకారం ఎక్స్ అఫీషియో ఓటు ఎంపీడీవో కార్యాలయంలో ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో నూతన కౌన్సిలర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక కోసం జరిగిన ప్రక్రియలో భట్టి విక్రమార్క తన ఎక్స్ అఫీషియో ఓటును వేశారు. మెజారిటీ సభ్యుల మద్దతుతో చైర్‌పర్సన్ పదవికి సామినేని సుజాత, వైస్ చైర్మన్ పదవికి కోన ధని కుమార్ ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి నవీన్ బాబు అధికారికంగా ప్రకటించారు.?అభివృద్ధికి బాటలు వేస్తాం భట్టి విక్రమార్క.ఎన్నిక అనంతరం భట్టి విక్రమార్క మాట్లాడుతూ మధిర మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు.సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేరేలా చూస్తామని,ప్రజలు కాంగ్రెస్ పార్టీపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండాహోపని చేయాలని కౌన్సిలర్లకుసూచించారు.నూతనంగా ఎన్నికైన పాలకవర్గానికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

# ఆపదలో అభయహస్తం మానవత్వం చాటుకున్న ఆరెల్లి కిరణ్ గౌడ్

- ప్రమాద బాధితులకు తక్షణ సాయం.
- అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలింపు



మంథని, ఫిబ్రవరి 16(వుదయం ప్రతినిధి):రాజకీయాలతో సంబంధం లేకుండా ఆపదలో ఉన్న వారికి అండగా నిలిచి కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జ్ ఆరెల్లి కిరణ్ గౌడ్ తన ఉదారతను చాటుకున్నారు. రోడ్డు ప్రమాదంలో గాయపడి ఉన్న బాధితులను సకాలంలో ఆసుపత్రికి చేర్చి ప్రాణదాతగా నిలిచారు. అసలేం జరిగిందంటే? ఆదివారం వరంగల్ నుండి మంథనికి తిరిగి వస్తున్న కిరణ్ గౌడ్, వెంకటాపూర్ క్రాసింగ్ వద్ద ఒక రోడ్డు ప్రమాదాన్ని గమనించారు. గుర్తుతెలియని వ్యక్తులు ప్రయాణిస్తున్న వాహనం నియంత్రణ కోల్పోయి డివైడర్‌ను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బాధితులకు తీవ్ర గాయాలై, రక్తస్రావంతో రోడ్డుపై పడి ఉన్నారు. అక్కడ పరిస్థితిని గమనించిన కిరణ్ గౌడ్, ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే అటుగా వస్తున్న అంబులెన్స్‌ను ఆపారు. గాయపడిన వారిని స్వయంగా దగ్గరుండి మంథని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం బాధితుల పరిస్థితి విషమంగా ఉండటంతో, పోలీసుల సహకారంతో మెరుగైన వైద్యం కోసం వారిని గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించేలా అన్ని ఏర్పాట్లు చేశారు. సకాలంలో స్పందించి, బాధితులను ఆసుపత్రికి చేర్చిన కిరణ్ గౌడ్ తీరుపై స్థానికులు మరియు పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. "అధికారం, పదవుల కంటే తోటి మనిషి ప్రాణం ముఖ్యమని నిరూపించారు" అంటూ ఆయనపై ప్రశంసలు కురుస్తున్నాయి.

# సర్పంచ్ భర్త దౌర్జన్యం...

- మాదాపూర్ లో మాజీ ఏంపీటీసి పై చెయి చేసుకున్న సర్పంచ్ భర్త...
- కోరుట్ల మండలం మాదాపూర్ లో ఘటన...





కోరుట్ల ఫిబ్రవరి 16 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం మాదాపూర్ లో గ్రామపంచాయతీ అభివృద్ధి కోసం మాట్లాడినందుకు వచ్చిన జంగ శ్రీహరి అనే మాజీ ఎంపీటీసీ ని ఆ గ్రామ సర్పంచ్ భర్త దేవేందర్ చేయి చేసుకున్నాడు గ్రామంలో మురికి కాలువలు తీయాలని అలాగే అభివృద్ధి చెయ్యాలని గ్రామ సెక్రటరీ తో మాట్లాడుతుండగా వెనుక నుండి వచ్చిన సర్పంచ్ భర్త దేవేందర్ దౌర్జన్యంగా శ్రీహరి పై చేయిచేసుకున్నారు చెంప భాగంలో చేయి చేసుకోవటం తోపాటు పిడిగుద్దులు గుద్దాడు దీంతో శ్రీహరికి గాయాలయ్యాయి ఇదేంటని ప్రశ్నిస్తే సెక్రటరీ వద్దకు రోజు వచ్చి గ్రామానికి సంబందించిన విషయాలడుగుతున్నాడని అందుకే కొట్టానని చెపుతున్నాడు సెక్రటరీ ఇదే విషయం పై వివరణ కోరగా తనకు ఆ గొడవకు ఎలాంటి సంభందం లేదని వారు అతన్ని గ్రామ పంచాయతీలో గొడవ చేస్తే బయటకు వెళ్లాలని చెప్పానని తెలిపారు ఒక ప్రజాప్రతినిధిగా ఉండి గ్రామం గురించి మాట్లాడితే దాడి చేస్తారా అని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు ఇది రాజకీయంగా మనసులో పెట్టుకొని దాడికి పాల్పడినట్టు తెలుస్తుంది సర్పంచ్ జంగ భూలక్ష్మి అయినప్పటికి ఆ గ్రామ సర్పంచ్ గా అమె భర్త దేవేందర్ అధికారాన్ని చాలాయిస్తున్నారని గ్రామస్తులు అంటున్నారు ఇదే అంశంపై బాధితుడు పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.

# పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉంటాం...

- ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్



జగిత్యాల ఫిబ్రవరి 15 (వుదయం ప్రతినిధి) జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ ఎన్నిక విషయంలో పార్టీ అధిష్టానం తీసుకునే నిర్ణయానికి కట్టుబడి ఉంటామని జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ అన్నారు ఈ సందర్భంగా కౌన్సిలర్ గా గెలుపొందిన వాణి అడువాల జ్యోతి పేర్లను చైర్ పర్సన్ అభ్యర్థిగా ప్రతిపాదంచానని వీరిద్దరికీ కాంగ్రెస్ పార్టీతో పని చేసిన అనుబంధం ఇద్దరు బలమైన బీసీ సామాజిక వర్గానికి చెందిన ఆడబిడ్డలు అని జగిత్యాల మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల తరఫున ప్రచారం నిర్వహించామని నా రాజకీయ ప్రత్యర్థి అయిన జీవన్ రెడ్డి మాత్రం కాంగ్రెస్ కండువా వేసుకోకుండా ఇండిపెండెంట్ అభ్యర్థుల తరఫున ప్రచారం చేశారన్నారు మాది మొదటి నుండి కాంగ్రెస్ కుటుంబమేనని మా తాతలు కాంగ్రెస్ నుండి ఎంపీలుగా ఎమ్మెల్యేలుగా పని చేశారని అన్నారు జగిత్యాల పట్టణ నియోజకవర్గ అభివృద్ధి కోసం కాంగ్రెస్ లో పని చేస్తున్ననని మున్సిపల్ ఎన్నికల సమయంలో జగిత్యాల లో జరిగిన పరిణామాలన్ని ఇంచార్జ్ బసవరాజు సారయ్య అధిష్టానానికి నివేదికలు పంపించారన్నారు.

సోమవారం చైర్ పర్సన్ ఎన్నికల ఉన్న నేపథ్యంలో పార్టీ ఎలాంటి నిర్ణయం తీసుకున్న దానికి కట్టుబడి ఉంటానని నేను సూచించిన ఇద్దరిలో ఎవరినో ఒకరిని ఎంపిక చేస్తారన్న నమ్మకం ఉందన్నారు.

# నామినేషన్ నుంచి ఫలితం వరకూ ప్రతి పైసాకు లెక్క తప్పనిసరి

- ఈ.ఎం.వి లెక్కల్లో తేడా వస్తే అనర్హత వేటు తప్పదని అధికారుల హెచ్చరిక




మంథని ఫిబ్రవరి 16 (వుదయం ప్రతినిధి): స్థానిక సంస్థల ఎన్నికల రణరంగంలో అభ్యర్థులు గెలుపు కోసం వెచ్చిస్తున్న ఖర్చులే ఇప్పుడు వారి రాజకీయ భవిష్యత్తును తేల్చే కీలక అంశంగా మారాయి. నామినేషన్ దాఖలు చేసిన క్షణం నుంచి ఎన్నికల ఫలితాలు వెలువడే వరకూ అభ్యర్థి చేసిన ప్రతి రూపాయి ఖర్చుపై ఎన్నికల కమిషన్ కఠిన నిఘా కొనసాగిస్తోంది. "గెలిచాక చూసుకుందాం" అన్న నిర్లక్ష్యం చివరకు గెలిచిన పదవికే ఎసరు పెట్టే ప్రమాదం ఉందని అధికారులు స్పష్టం చేస్తున్నారు. అసలేమిటి ఈ.ఎం.వి ( ఎలక్షన్ మెటీరియల్ వ్యాల్యువేషన్)? అభ్యర్థులు సమర్పించే ఖర్చుల లెక్కలకు, క్షేత్రస్థాయిలో వారు వాడిన ప్రచార సామగ్రికి మధ్య వ్యత్యాసాన్ని గుర్తించేందుకు ఎన్నికల సంఘం ఈ.ఎం.వి. (ఎలక్షన్ మెటీరియల్ వాల్యుయేషన్) విధానాన్ని అమలు చేస్తోంది.ప్రామాణిక ధరలు,పోస్టర్లు, ఫ్లెక్సీలు, బ్యానర్లు, కుర్చీలు, టెంట్లు, సౌండ్ సిస్టమ్‌లు వంటి ప్రతి వస్తువుకు ఎన్నికల కమిషన్ ముందుగానే ఒక ప్రామాణిక ధర ( స్టాండర్డ్ రేట్) నిర్ణయిస్తుంది. అభ్యర్థి తన లెక్కల్లో ఒక ఫ్లెక్సీ ధర రూ.100 అని చూపినా, ఈ.ఎం.వి,ప్రకారం అది రూ.150 అయితే... అధికారికంగా రూ.150నే ఖర్చుగా పరిగణిస్తారు. వాడిన ప్రతి జెండా, కండువా, టోపీ, బ్యాడ్జ్ కూడా ఈ.ఎం.వి ప్రమాణాల ప్రకారమే మదింపు చేయబడుతుంది. ఏది ఎన్నికల ఖర్చు దేనికి లెక్క చెప్పాలి? అభ్యర్థి స్వయంగా చేసిన ఖర్చు మాత్రమే కాదు. అతని తరఫున పార్టీ గానీ, మిత్రులు గానీ చేసిన ఖర్చు కూడా ఎన్నికల వ్యయంగానే పరిగణిస్తారు.ప్రచార ఖర్చులు, ఇంటింటి ప్రచారం కోసం వాడిన వాహనాలు, డ్రైవర్ భత్యం, ఇంధన ఖర్చు, మైక్ సెట్లు, బహిరంగ సభల నిర్వహణ.ముద్రిత ప్రచార సామగ్రి, పోస్టర్లు, ఫ్లెక్సీలు, పాంప్లెట్లు, క్యాలెండర్లు, డోర్ స్టిక్కర్లు. వీటి డిజైన్, ముద్రణ ఖర్చులను ఈ.ఎం.వి ధరల ప్రకారమే చూపించాలి. డిజిటల్ ప్రచారం వాట్సాప్ వీడియోలు, ఫేస్‌బుక్ పోస్టులు, పెయిడ్ అడ్వర్టైజ్‌మెంట్స్ కూడా వ్యయ పరిమితిలోకి వస్తాయి. మనుషుల ఖర్చు,జెండాలు మోసేవారు, కరపత్రాలు పంచేవారు స్వచ్ఛందంగా వచ్చారని చెప్పినా, వారికి నిర్ణీత నామమాత్రపు ఖర్చు (Notional Cost) లెక్కలో చూపాల్సిందే. చాలా మంది అభ్యర్థులు పార్టీ వాహనాలు, భోజన ఖర్చులు, నోటరీ ఖర్చులను లెక్కల్లో దాచిపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. అయితే రిటర్నింగ్ ఆఫీసర్ (RO) వద్ద ఉన్న షాడో అబ్జర్వేషన్ రిజిస్టర్లు, ఈ.ఎం.వి పట్టికలతో లెక్కలు సరిపోల్చినప్పుడు తేడాలు వస్తే కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరిస్తున్నారు. లెక్కల్లో తీవ్రమైన తేడాలు తేలితే కేవలం నోటీసులతో ఆగకుండా, గెలిచిన తర్వాత కూడా పదవిని రద్దు చేయడంతో పాటు భవిష్యత్తులో 3 నుంచి 6 ఏళ్ల వరకు ఎన్నికల్లో పోటీ చేయకుండా నిషేధం విధించే అధికారం కమిషన్‌కు ఉంది. ప్రచార సభల వీడియోలు, ప్రింటింగ్ ప్రెస్ రికార్డులు, సోషల్ మీడియా ఖర్చులను అధికారులు ఇప్పటికే నిశితంగా పరిశీలిస్తున్నారు.ఓట్లు గెలవడం ఒక ఎత్తైతే... చట్టబద్ధమైన ఈ. ఏమ్.వి పరీక్షలో నెగ్గడం మరో ఎత్తు. నిజాయితీగా ఖర్చుల లెక్కలు సమర్పించి నిబంధనలు పాటించిన వారే అసలైన ప్రజా ప్రతినిధులుగా నిలుస్తారు. లేదంటే 'చిన్న' తప్పు కూడా పెద్ద మూల్యాన్నే కోరుతుంది.

# కొలువుదీరిన మంథని మున్సిపల్ పాలకవర్గం

- చైర్మన్‌గా వోడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్‌గా ముస్కుల సహేందర్ రెడ్డి
- మంత్రి శ్రీధర్ బాబు నమ్మకాన్ని నిలబెడతాం..
- అవినీతి రహిత పాలనే మా లక్ష్యం

మంథని, ఫిబ్రవరి 16(వుదయం ప్రతినిధి): మంథని మున్సిపాలిటీపై కాంగ్రెస్ పార్టీ జెండా రెపరెపలాడింది. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో అఖండ విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ తరఫున నూతన పాలకవర్గం సోమవారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించింది. మంథని రెవెన్యూ డివిజనల్ అధికారి (RDO) సురేష్ మున్సిపల్ కార్యాలయంలో నూతన కౌన్సిలర్లు, చైర్మన్, వైస్ చైర్మన్‌ల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు అత్యంత సన్నిహితుడు, నమ్మకస్తుడైన వోడ్నాల శ్రీనివాస్ మంథని మున్సిపల్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టారు. 11వ వార్డు కౌన్సిలర్‌గా విజయం సాధించిన ఆయనకు గతంలో సర్పంచ్‌గా పనిచేసిన సుదీర్ఘ అనుభవం ఉంది. చైర్మన్ అభ్యర్థిగా శ్రీనివాస్ పేరును 4వ వార్డు కౌన్సిలర్ మద్దికట్ల స్రవంతి, 9వ వార్డు కౌన్సిలర్ మారుపాక నిహారిక ప్రతిపాదించగా, కాంగ్రెస్ కౌన్సిలర్లు ఏకగ్రీవంగా బలపరిచారు. వైస్ చైర్మన్‌గా ఉన్నత విద్యావంతుడు, యువ న్యాయవాది ముస్కుల సహేందర్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. ముస్కుల కుటుంబానికి దివంగత శ్రీపాద రావు కాలం నుండి కాంగ్రెస్ పార్టీతో విడదీయలేని అనుబంధం ఉంది. సహేందర్ రెడ్డి ఎన్నిక పట్ల న్యాయవాద లోకం హర్షం వ్యక్తం చేసింది. ఆయన పేరును ఒకటో వార్డు కౌన్సిలర్ కుర్ర లింగయ్య, 10వ వార్డు కౌన్సిలర్ పెంటరి రాజేందర్ ప్రతిపాదించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం నూతన పాలకవర్గం మీడియా ముందుకు వచ్చి తమ లక్ష్యాలను వివరించింది. మా రాజకీయ గురువు, మంత్రి శ్రీధర్ బాబు గారు మాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటాం. ఆయన మెచ్చుకునేలా ఆదర్శవంతమైన పాలన అందిస్తాం. మున్సిపల్ పరిపాలనలో ఆవగింజంత అవినీతికి కూడా తావు లేకుండా పారదర్శకంగా వ్యవహరిస్తాం. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ప్రజా ప్రభుత్వం. ప్రతి అర్హుడికి ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తాం. ప్రజలకు 24 గంటల పాటు అందుబాటులో ఉంటూ ప్రజాసేవలో ముందుంటామని నూతన పాలకవర్గ కాంగ్రెస్ కౌన్సిలర్ క సభ్యులు తెలియజేశారు మొత్తం 13 వార్డులున్న మంథని మున్సిపాలిటీలో 11 వార్డులను కైవసం చేసుకున్న కాంగ్రెస్ పార్టీ, భారీ మెజారిటీతో పీఠాన్ని దక్కించుకుంది. నూతన పాలకవర్గం కొలువుదీరడంతో మంథని పట్టణ అభివృద్ధి ఇక వేగవంతం కానుందని పట్టణ ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్



వైస్ చైర్మన్ ముసుకుల సహేందర్‌రెడ్డి

# కన్న తండ్రిని గెంటేసిన కూతురు...

- ఆశ్రయమిచ్చిన సీనియర్ సిటిజన్స్ అధ్యక్షులు హరి అశోక్ కుమార్



జగిత్యాల ఫిబ్రవరి 15 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన వొద్దెనపెల్లి రాజయ్య (76) అనే వృద్ధ తండ్రిని కన్న కూతురు సుశీల అల్లుడు రమణ లు శనివారం రాత్రి తిట్టి బలవంతంగా ఇంట్లోంచి గెంటివేశారు ధీంతో సదరు వృద్ధుడు సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ను ఆశ్రయించారు తన ఇంటిలో రాత్రి ఆశ్రయమిచ్చి ఆదివారం ఉదయమే కూతురు అల్లుడిని సీనియర్ సిటిజన్ అసోసియేషన్ కార్యాలయానికి హరి అశోక్ కుమార్ పిలిపించి తండ్రి భూములు ఇల్లు పట్టా చేయించుకొని పోషించక గెంటి వేసిన విషయంలో తీవ్రంగా మందలించారు వృద్ధ తల్లిదండ్రుల సంరక్షణ చట్టం ప్రకారం ఆ భూములు ఇల్లు తండ్రి పేరిట చేయిస్తామని 6 మాసాల జైలు శిక్ష వేయిస్తామని హెచ్చరించారు కౌన్సిలింగ్ మేరకు ఇక ముందు వెళ్లగొట్టమని పోషణ వైద్య ఖర్చులు పెట్టుతూ సంరక్షిస్తామని అసోసియేషన్ కు ఒప్పంద పత్రం రాసిచ్చి ఆ వృద్ధుని వారి ఇంటికి తీసుకెళ్లారు ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ జిల్లా ప్రతినిధులు గౌరిశెట్టి విశ్వనాథం వెల్ముల ప్రకాష్ రావు పిసి హన్మంత్ రెడ్డి కరుణ తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల లో పార్టీ అధిష్టాన నిర్ణయ మెరకు చైర్ పర్సన్ వైస్ చైర్మన్ ఎంపిక..

- కోరుట్ల మున్సిపాలిటీపై ఎగిరిన కాంగ్రెస్ జెండా.
- చైర్ పర్సన్ గా తిరుమల వసంత గంగాధర్
- వైస్ చైర్మన్ గా మహమ్మద్ షాహిద్ ఉల్ అహ్మద్





కోరుట్ల ఫిబ్రవరి 16 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మున్సిపాలిటీ చైర్పర్సన్ వైస్ చైర్మన్ ఎన్నిక కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సూచన మేరకే అభ్యర్థుల ఎంపిక జరిగింది సోమవారం కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ గా 13వ వార్డుకు చెందిన కౌన్సిలర్ తిరుమల వసంత గంగాధర్ వైస్ చైర్మన్ 30వ వార్డుకు చెందిన కౌన్సిలర్ మహమ్మద్ షాహిద్ ఉల్ అమర్ లు బాధ్యతలు స్వీకరించారు అనుకున్న సంఖ్యా బలం ఉండడంతో చైర్ పర్సన్ గా తిరుమల వసంత గంగాధర్ లకు సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు.

వైస్ చైర్మన్ గా మహమ్మద్ షాహిద్ ఉల్ అమర్ ను ఎన్నుకున్నారు ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన చైర్పర్సన్ వైస్ చైర్మన్లు మాట్లాడుతూ కోరుట్ల పట్టణ అభివృద్ధికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జిల్లా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు జువ్వాడి శేఖర్ రావు ల సహకారంతో ప్రభుత్వం ద్వారా అధిక నిధులు తీసుకువచ్చి మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని తెలిపారు.

అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని ప్రభుత్వం ద్వారా అధిక నిధులు తీసుకువచ్చి అభివృద్ధి ద్వారా వారి రుణం తీర్చుకుంటామన్నారు.

# మెట్‌పల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ కైవశం...

- మెట్పల్లి మున్సిపాలిటీ పై కాంగ్రెస్ జెండా...
- బిజెపి కౌన్సిలర్ మద్దతుతో చైర్మన్ వైస్ చైర్మన్..
- చైర్మన్ గా మైలారపు లింబాద్రి
- వైస్ చైర్మన్‌గా ఓంకారి నవీన్



మెట్ పల్లి ఫిబ్రవరి 16 (వుదయం విలేఖరి) మెట్‌పల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ కైవసం చేసుకోవడం కాకుండా మెట్పల్లి మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగిరింది స్పష్టమైన మెజారిటీ లేని పరిస్థితుల్లో చివరి నిమిషం సమీకరణాలు ఫలితాన్ని నిర్ణయించాయి బీజేపీ కౌన్సిలర్ మద్దతుతో కాంగ్రెస్ పార్టీ రెండు కీలక పదవులను కైవసం చేసుకుంది 17 వ వార్డు కౌన్సిలర్ మైలారపు లింబాద్రి చైర్మన్ గా ఎన్నిక కాగా 1వ వార్డు కౌన్సిలర్ ఓంకారి నవీన్ వైస్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించారు సంఖ్య బలం పరంగా ఉత్కంఠ నెలకొన్న వేళ ఒక్కో ఓటు కీలకంగా మారింది ఈ క్రమంలో బీజేపీ కౌన్సిలర్ చెట్లపెల్లి మీనా సుఖేందర్ గౌడ్ ఇచ్చిన మద్దతు నిర్ణాయకంగా నిలిచినట్లు రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి ఎన్నికల ముందు వరకూ స్పష్టత లేకపోయినా చివరికి కాంగ్రెస్ వ్యూహాత్మకంగా మెజారిటీ సాధించడంతో పట్టణ రాజకీయాల్లో కొత్త సమీకరణాలు ఏర్పడ్డాయి అయితే బీజేపీ నుంచి వచ్చిన మద్దతు పై పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది విప్ జారీ అయ్యిందా? క్రమశిక్షణా చర్యలు ఉంటాయా? అన్నది ఇప్పుడు ఆసక్తికర అంశంగా మారింది కొత్తగా ఎన్నికైన చైర్మన్ వైస్ చైర్మన్ పట్టణ అభివృద్ధి మౌలిక వసతుల మెరుగుదల ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారిస్తామని తెలిపారు రాజకీయంగా ఉత్కంఠ రేపిన ఈ ఎన్నికతో మెట్ పల్లి మున్సిపాలిటీలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో పాలన ప్రారంభమైంది.


# కన్నుల పండుగ గా శివపార్వతుల కళ్యాణం...



కోరుట్ల ఫిబ్రవరి 15 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ ఝాన్సీ రోడ్లలో త్రిశక్తి మాత ఆలయంలో శివరాత్రి వేడుకల్లో భాగంగా శివపార్వతుల కళ్యాణం కన్నుల పండుగ నిర్వహించారు ఈ సందర్భంగా శివపార్వతులను కోరుట్ల పట్టణ బస్టాండ్ రోడ్లో గల హనుమాన్ దేవాలయం నుండి మేళ తాళాల మధ్య ఊరేగింపుగా తీసుకెళ్లి కళ్యాణాన్ని నిర్వహించారు ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా శివపార్వత కళ్యాణ్ నాన్ని అత్యంత వైభవంగా నిర్వహించినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు అలాగే భక్తుల సౌకర్యార్థం సోమవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# జగిత్యాల మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా...

- కాంగ్రెస్ అధిష్టానం మీరకే చైర్ పర్సన్ వైస్ చైర్ పర్సన్ ఎన్నిక..
- చైర్పర్సన్ గా సమీండ్ల శ్రీవాణి
- వైట్ చైర్ పర్సన్ గా జీనత్ పర్వీన్





జగిత్యాల ఫిబ్రవరి 16 (వుదయం ప్రతినిధి) వ్యభిచార మున్సిపల్ చైర్ పర్సన్ ఎన్నికల్లో భాగంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గాజంగి నందయ్య మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కోరుకూరి దామోదర్ రావు 16 వ వార్డు కౌన్సిలర్ దుమ్మాల రాజకుమార్ లతో కలిసి అధిష్టానం ఇచ్చిన బి ఫామ్ 23 మంది కాంగ్రెస్ కౌన్సిలర్లకు విప్ జారీ చేశారు ప్రత్యేక బస్సులో ఎక్స్ అఫీషియల్ సభ్యులు జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కౌన్సిలర్లతో కలిసి సమావేశానికి హాజరయ్యారు హాజరైన 50 మంది కౌన్సిలర్లతో ప్రమాణ స్వీకారం చేయించిన ఎన్నికల ప్రత్యేక అధికారి మదన్మోహన్ ప్రమాణ స్వీకారంలో ఒకరు ఇంగ్లీషులో ముగ్గురు ఉర్దూలో మరో ముగ్గురు చదువు రాకపోవడంతో ఎన్నికల అధికారి ప్రమాణ స్వీకారం చేయించారు చైర్పర్సన్ ఎన్నిక కోసం కాంగ్రెస్ నుండి 43వ వార్డు కౌన్సిలర్ సమయంలో శ్రీ వాణిని 18 వ వార్డు కౌన్సిలర్ కూతురు శేఖర్ ప్రతిపాదించగా 27వ వార్డు కౌన్సిలర్ జుంబర్తి గంగా లక్ష్మి బలపరిచారు బిజెపి పార్టీ నుండి చైర్పర్సన్ గా 48వ వార్డు కౌన్సిలర్ కొండ అరుణ ను 45వ వార్డు కౌన్సిలర్ గట్టేపల్లి మానస ఫస్ట్ ప్రతిపాదించగా ఐదో వార్డ్ కౌన్సిలర్ వేముల శ్రీనివాస్ బలపరిచారు అయితే శ్రీవారికి మద్దతుగా 39 మంది కౌన్సిలర్లు ఓటు వేయగా చైర్పర్సన్ గా ఎన్నికయ్యారు బిజెపి బలపరిచిన అభ్యర్థికి బిజెపికి చెందిన అరుణతో పాటు ఐదుగురు మాత్రమే ఓటు వేశారు ఏఐఎంఐఎం కు చెందిన ఇద్దరు బిజెపి రెబల్స్ ముగ్గురు ఇండిపెండెన్స్ 14 మంది కాంగ్రెస్కు ఓటు వేయగా బీఆర్ఎస్ కు చెందిన నలుగురు కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీకి చెందిన ఒకరు ఎవరికీ ఓటు వేయలేదు కాంగ్రెస్ పార్టీకి చెందిన ఒకరు బోర్డు లేకపోవడం చర్చనీయాంశంగా మారింది వైస్ చైర్మన్ పదవి కోసం కాంగ్రెస్ పార్టీ నుండి 35వ వార్డు కౌన్సిలర్ జీనత్ పర్వీన్ ను 20వ వార్డు కౌన్సిలర్ కూతురు రాజశేఖర్ ప్రతిపాదించగా 17వ వార్డు కౌన్సిలర్ ఖాజా కమాలోద్దీన్ బలపరిచారు పోటీలో ఎవరు లేకపోవడంతో వైస్ చైర్ పర్సన్ గా పర్వీన్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల ప్రత్యేక అధికారి మదన్మోహన్ తెలిపారు.